అభినందనలు అయినా..
సంతాపం అయినా...
వ్యాపార ప్రకటన అయినా...
విషయం ఏదైనా..
అతి తక్కువ ఖర్చుతో
ఎక్కువ మందికి చేరవేసే చక్కటి వేదిక
విశాఖ సమాచారమ్
దినపత్రిక
Contact :
9100986584, 95535 74250

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

మంచిమాట

కోపం వచ్చినప్పుడు
నీ మనసుతో పోరాడు
మనిషితో కాదు..
సమస్య వచ్చినప్పుడు
కాలంతో పోరాడు
కన్నీరుతో కాదు..

RNI No.52722/90 సంపుటి : 35 సంచిక : 209 విశాఖపట్నం, 3 జూన్ 2025 మంగళవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## రూ.6,181 కోట్ల విలువైన రూ.2,000 నోట్లు ఇంకా రాలేదు


### పోస్టాఫీసుల నుంచి మార్చుకునే ఛాన్స్



**ముంబయి:** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ.2,000 నోట్లను మార్కెట్ నుంచి వెనక్కి తీసుకొన్నా.. అవి పూర్తి స్థాయిలో తిరిగి రాలేదు. ఇంకా ఆర్థిక వ్యవస్థలో రూ.6,181 కోట్లు విలువైన నోట్లు ఇంకా ఆర్థిక వ్యవస్థలోనే ఉన్నట్లు ఆర్‌బీఐ సోమవారం విడుదల చేసిన డేటాలో పేర్కొంది. కాకపోతే జారీ చేసిన రూ.2,000 నోట్లలో 2023 మే 19 నాటికి చలామణిలో ఉన్న 98.26శాతం నోట్లు తిరిగి మా వద్దకు తిరిగి వచ్చాయి" అని ఆర్‌బీఐ పేర్కొంది.

అదే రోజు 2,000 నోట్లను మార్కెట్ నుంచి ఉపసంహరించుకొన్న విషయం తెలిసిందే. 2025 మే 31 నాటికి ఆర్థిక వ్యవస్థలో ఇంకా రూ.6,181 కోట్లు విలువైన నోట్లు ఉన్నాయని పేర్కొంది. ఈ నోట్లను 2023 అక్టోబర్ 7వ తేదీ వరకు బ్యాంక్‌లో మార్చుకోవడానికి లేదా డిపాజిట్ చేయడానికి ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఆ తర్వాత నుంచి వీటిని దేశంలోని 19 ఆర్‌బీఐ ...(మిగతా 2లో)

# కోవిడ్ కట్టడికి సర్వ సన్నద్ధం





- పరీక్షల సామర్థ్యాన్ని పెంచాలని ప్రభుత్వ నిర్ణయం
- సమర్థవంతంగా దుర్కొంనేందుకు సిద్ధంగా ఉండాలి
- ఏపీలో పరిస్థితిపై వైద్యారోగ్య శాఖ పత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు సమీక్ష

**అమరావతి, విశాఖ సమాచారం:** దేశ వ్యాప్తంగా కోవిడ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్రంలో వ్యాధి పరీక్షల సామర్థ్యాన్ని పెంచాలని వైద్యారోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు సంబంధిత అధికారుల్ని ఆదేశించారు. రాష్ట్రంలో కోవిడ్ వ్యాప్తిపై వెలగపూడిలోని ఏపీ సచివాలయంలో ఆయన సోమవారం సమీక్షించారు. ప్రస్తుతం రాష్ట్రంలో తక్కువ స్థాయిలో కొవిడ్ కేసులు నమోదవుతున్నాయని, జ్వరం వంటి రోగ లక్షణాలతో ప్రభుత్వ సర్వజనాసుపత్రులకు వస్తున్న వారికి నియమాల మేరకు ...(మిగతా 2లో)

## ఇప్పటి వరకు 34.81 లక్షల మందికి రేషన్ సరకులు

2



# ఈశాన్యం అతలాకుతలం



**సిక్కిం :** ఈశాన్య రాష్ట్రాల్లో వరదలు బీభత్సం సృష్టిస్తున్నాయి. సిక్కింలో భారీ వర్షాల వల్ల మిలిటరీ క్యాంప్‌పై కొండచరియలు విరిగిపడ్డాయి. ఈశాన్య రాష్ట్రాల్లో వర్ష బీభత్సం ఏమాత్రం తగ్గలేదు. తాజాగా సిక్కింలోని ఛటేన్ అనే ప్రదేశంలో మిలిటరీ క్యాంప్‌పై కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనలో ముగ్గురు భద్రతా సిబ్బంది మరణించగా.. మరో ఆరుగురి ఆచూకీ గల్లంత్కెంది. ఈ విషయాన్ని రక్షణశాఖ అధికారులు సోమవారం ధ్రువీకరించారు. ఆదివారం రాత్రి సమయంలో భారీ వర్షం కారణంగా ఈ ప్రమాదం చోటుచేసుకొంది. ముగ్గురి మృత దేహాలను దళాలు గుర్తించాయి. మరో నలుగురు ఈ ప్రమాదం నుంచి బయటపడ్డారు. ఇక ఆచూకీ గల్లంత్కెన వారిని కాపాడేందుకు సహాయక బృందాలు నిర్విరామంగా శ్రమిస్తున్నాయని అధికారులు తెలిపారు. ఈశాన్య భారత్‌లోని రాష్ట్రాల్లో సోమవారం కూడా భారీ వర్షాలు కురిస్తున్నందున వాతావరణ శాఖ రెడ్‌అలర్ట్ జారీ చేసింది. అస్సాం, మణిపుర్, అరుణాచల్ ప్రదేశ్, త్రిపుర, మిజోరాం, నాగాల్యాండ్, మేఘాలయ, పశ్చిమబెంగాల్, సిక్కిం, ఉత్తరాఖండ్‌లో అతి భారీ వర్షాలు పడుతున్నాయి.. ఇక జమ్మూకశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, హరియాణ, ఉత్తర్‌ప్రదేశ్‌లలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా న్కెరుతి రుతుపవనాలు తొందరగా రావడం, బంగ్లాదేశ్, మేఘాలయాపై అల్పపీడనం ఏర్పడటం వంటి కారణాలతో ఈశాన్య రాష్ట్రాల్లో అతిభారీ వర్షాలు ...(మిగతా 2లో)



## 'పోలవరం-బనకచర్ల'పై కేంద్రం ముందుకు ఏపీ ప్రతిపాదనలు

**అమరావతి, విశాఖ సమాచారం:** 'పోలవరం–బనకచర్ల' ప్రాజెక్టుపై కేంద్రం ముందుకు ఏపీ ప్రభుత్వం ప్రతిపాదనలు తీసుకెళ్లనుంది. పోలవరం నుంచి బనకచర్లకు నీటి తరలింపు ప్రాజెక్టుపై కేంద్ర ఆర్థిక శాఖకు రాష్ట్ర అధికారులు పూర్తి వివరాలు అందించనున్నారు. రూ.81 వేల కోట్లతో ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తోంది. ఈ ప్రాజెక్టుతో రైతులు, ప్రజలకు కలిగే ప్రయోజనాలను ప్రజెంటేషన్ ద్వారా రాష్ట్ర ఆర్థిక, నీటిపారుదల శాఖ అధికారులు వివరించారు. గత నెలలో జరిగిన భేటీల్లో ఈ ప్రాజెక్టు ప్రతిపాదనలను ప్రధాని, ఆర్థిక మంత్రికి సీఎం చంద్రబాబు వివరించారు. సీఎం ప్రతిపాదనలపై పూర్తి వివరాలు ఇవ్వాలని గతంలో కేంద్ర ఆర్థిక శాఖ కోరింది. దీనిపై సోమవారం కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శి అజయ్ సేత్‌కు ఏపీ ఆర్థిక శాఖ కార్యదర్శి పీయూష్ కుమార్, నీటిపారుదల శాఖ సలహాదారు వెంకటేశ్వరరావు, ఇతర అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు. ప్రాజెక్టు సమగ్ర వివరాలను కేంద్ర ఆర్థిక శాఖకు అందించారు. ప్రాజెక్టు వల్ల కలిగే ప్రయోజనాలు, నీటి పంపిణీ విధానం, భూసేకరణ, ప్రజలకు వచ్చే ...(మిగతా 2లో)

## తెలంగాణ ప్రజలకు రాష్ట్రపతి, ప్రధాని శుభాకాంక్షలు



**దిల్లీ:** రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రజలకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ, కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ట్విట్టర్ వేదికగా..'రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు. యువ రాష్ట్రం గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని, ఆర్థిక , సాంకేతిక అభివృద్ధి యొక్క శక్తివంతమైన ఆధునిక పర్యావరణ వ్యవస్థను కలిగి ఉంది. తెలంగాణ ప్రజలు అభివృద్ధి, శ్రేయస్సు మార్గంలో ముందుకు సాగాలని కోరుకుంటున్నాను' అని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ట్విట్టర్ వేదికగా..'రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు. జాతీయ పురోగతికి లెక్కలేనంత కృషి చేసినందుకు ఈ రాష్ట్రం ప్రసిద్ధి చెందింది. గత దశాబ్దంలో రాష్ట్ర ప్రజల 'జీవన సౌలభ్యాన్ని' పెంచడానికి



## ప్రజా సమస్యలపై తక్షణం స్పందించాలి

### అధికారులకు జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ ఆదేశం

### సమస్యల పరిష్కార వేదికకు 253 వినతులు

**విశాఖపట్నం, శాఖ సమాచారం :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక "పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్"లో వచ్చిన అర్జీలను వెంటనే ఓపెన్ చేసి, పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి, పునరావృతం కాని విధంగా నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ జిల్లా అధికారులను ఆదేశించారు. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన అర్జీదారుల సమస్యలను వింటూ, ...(మిగతా 2లో)

# అమెరికా రాయితీలకు భారత్ కోత?

### నోటీసులకు స్పందించని అగ్రరాజ్యం



**డిల్లీ:** ప్రపంచ వాణిజ్యసంస్థ ఇచ్చిన నోటీసులకు అమెరికా స్పందించకపోవడంతో అగ్రరాజ్యంపై ప్రతిసుంకాలు విధించడానికి భారత్ చర్యలు తీసుకుంటోంది. అమెరికాకు చెందిన కొన్ని రకాల వస్తువులపై ప్రతీకార సుంకాలు విధించనున్నామన్న విషయాన్ని భారత్ ఇటీవల ప్రపంచ వ్యాణిజ్య సంస్థ (డబ్ల్యూటిఓ)కు వెల్లడించింది. ముఖ్యంగా భారత స్టీల్, అల్యూమినియంపై విధించిన సుంకాలకు ప్రతిస్పందనగా ఈ నిర్ణయం తీసుకొన్నట్లు ప్రపంచ వాణిజ్యసంస్థ ద్వారా అమెరికాకు నోటీసులు ఇప్పించింది. కాగా ఆ నోటీసులను అగ్రరాజ్యం తిరస్కరించింది. బహుపాక్షిక వాణిజ్య నియమాలకు అనుగుణంగా లేదని పేర్కొంది. ఉక్కు, అల్యూమినియంపై తమ సుంకాలు భారత్ పేర్కొన్నట్లుగా 'భద్రతా చర్యలు' కాదని, జాతీయ భద్రతా పరిగణనలపై ఆధారపడి ఉన్నాయని తెలిపింది. ఈ విషయంపై న్యూదిల్లీతో ఎటువంటి చర్చలు నిర్వహించబోమని ట్రంప్ యంత్రాంగంలోని అధికారులు వెల్లడించారు. దీంతో దామాషా ప్రకారం అమెరికా దిగుమతులకు ఇస్తున్న రాయితీలను తొలగించాలని భారత్ భావిస్తోంది. అమెరికా నుంచి వచ్చే లోహాలపై అధిక సుంకాలు విధించడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం. ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చాక ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలపై భారీఎత్తున టారిఫ్‌లు విధించారు. ...(మిగతా 2లో)

## జీ-20కి భారత్ ఆతిథ్యం..

# టాప్ 20 ఉగ్రవాదులకు పాక్ ఆతిథ్యం

### లండన్ పర్యటనలో ఎంపీ ప్రియాంక చతుర్వేది




**లండన్:** ఉగ్రవాదంతో అంటకాగుతూ మన దేశంపై విషం చిమ్ముతున్న పాకిస్థాన్‌ను ఎండగట్టేందుకు భారత అఖిలపక్ష బృందాలు విదేశాలకు వెళ్లిన విషయం తెలిసిందే. తాజాగా బిజెపి నేత రవిశంకర్ ప్రసాద్ నేతృత్వంలోని అఖిలపక్ష బృందం లండన్‌లో పర్యటించింది. ఈసందర్భంగా బృందంలో సభ్యురాలైన శివసేన యూబీటీ ఎంపీ ప్రియాంక చతుర్వేది పాక్ తీరుపై ఘాటు విమర్శలు చేశారు. అభివృద్ధి బాటలో సాగుతున్న భారత్ జీ–20 సదస్సుకు ఆతిథ్యమిస్తే పొరుగుదేశం పాకిస్థాన్ మాత్రం టీ 20కి అంటే.. టాప్ 20 ఉగ్రవాదులకు ఆతిథ్యమిస్తోందని ఎద్దేవా చేశారు. 2001 సెప్టెంబర్ 11న అమెరికాలో జరిగిన ఉగ్రదాడుల వెనక ఉన్న ...(మిగతా 2లో)

2nd pages1.qxd 6/2/2025 8:42 PM Page 2



# తిరువూరు నగర పంచాయతీ పీఠం టీడీపీ కైవసం




**తిరువూరు, విశాఖ సమాచారం:** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నగర పంచాయతీ ఛైర్‌పర్సన్ పదవిని టిడిపి సొంతం చేసుకుంది. ఛైర్‌పర్సన్‌గా కొలికపోగు నిర్మల ఎన్నికయ్యారు. స్థానిక ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ఎక్స్ అఫీషియో ఓటుతో పాటు 11 మంది టిడిపి కౌన్సిలర్లు ఆమెకు మద్దతు ప్రకటించారు. వైసీపీ అభ్యర్థికి 9 మంది కౌన్సిలర్లు మద్దతు పలికారు. గతంలో కోరం లేకపోవడం తదితర కారణాలో పలుమార్లు ఎన్నిక వాయిదా పడింది. సోమవారం కోరం సరిపోవడంతో ఛైర్‌పర్సన్ ఎన్నికను అధికారులు నిర్వహించారు. తిరువూరు నగర పంచాయతీలో 20 మంది వార్డు కౌన్సిలర్లు ఉన్నారు. వీరిలో వైసీపీకి చెందిన ఎ.రమాదేవి విదేశాల్లో ఉన్నారు. మిగిలిన 19 మంది వార్డు కౌన్సిలర్లు, ఎక్స్ అఫీసియో సభ్యుడి హోదాలో ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ఈ ఎన్నికలో పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి సుప్రీం కోర్టు నోటీసులు


## బుగ్గ మఠం భూముల వ్యవహారం



**దిల్లీ:** బుగ్గ మఠం భూముల విషయంపై ఏపీ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. బుగ్గ మఠం అటవీ భూముల ఆక్రమణకు సంబంధించి తమపై అటవీ శాఖ అధికారులు నమోదు చేసిన క్రిమినల్ కేసుల విచారణను నిలిపివేయాలని ఇటీవలే మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.ఆ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ధర్మాసనం వారి అభ్యర్థనను తోసిపుచ్చింది. అదేవిధంగా క్రిమినల్ కేసులపై స్టే ఇచ్చేందుకు నిరాకరిస్తూ జస్టిస్ చల్లా గుణరంజన్ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సవాలు చేస్తూ పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు లో పిటిషన్ దాఖలు చేశారు. ఈ మేరకు సోమవారం ఆ పిటిషన్‌పై జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ సతీష్ చంద్రశర్మ ద్విసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది. పటిషనర్ తరపున ముకుల్ రోహత్గి తన వాదనలు వినిపించగా.. ఇరు పక్షా వాదనలు విన్న కోర్టు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై వారం రోజుల్లోగా సమాధానం చెప్పాలని ఏపీ ప్రభుత్వానికి కోర్టు నోటీసులు జారీ చేసింది. అదేవిధంగా ప్రభుత్వం ఇచ్చిన కౌంటర్‌పై వారం రోజుల్లోగా పిటిషనర్ రిజైన్డర్ దాఖలు చేయాలని ధర్మాసనం సమయం ఇచ్చింది. అప్పటి వరకు వివాదాస్పద భూములపై యథా స్థితిని కొనసాగించాలని ఆదేశాల్లో పేర్కొన్నారు.

# మా అమ్మ ఎక్కడుంది?

## సుప్రీంకోర్టులో యువకుడి పిటిషన్



**దిల్లీ:** తన తల్లిని అక్రమంగా నిర్బంధించారని అస్సాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఒక యువకుడు ఆరోపణలు చేశాడు. ఆమె ఎక్కడుందో తెలియడం లేదని.. ఆమెను కోర్టులో హాజరు పరచాలని కోరుతూ సుప్రీం కోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశాడు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపేందుకు సర్వోన్నత న్యాయస్థానం అంగీకరించింది. మనోవర బెవా అనే మహిళ బంగ్లాదేశ్‌కు చెందిన వ్యక్తిగా పరిగణిస్తూ గతంలో అస్సాం ప్రభుత్వం ఆమెను అదుపులోకి తీసుకుంది. మూడేళ్ల పాటు నిర్బంధ శిబిరంలో ఉంచారు. 2019లో ఆమెకు నిర్బంధం నుంచి విముక్తి కలిగింది. నాడు మనోవరకు సుప్రీంకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. నాటినుంచి వాటిని పాటిస్తూ అస్సాంలో ఉంటున్న ఆమెను ఇటీవల పోలీసులు మళ్లీ నిర్బంధించారు. అయితే తన తల్లి గురించి ఏ సమాచారం లేదని ఆందోళనకు గురైన ఆమె కుమారుడు సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. "నిర్బంధ శిబిరం నుంచి విడుదలయ్యాక సుప్రీంకోర్టు ఇచ్చిన షరతులను పాటిస్తూ నా తల్లి జీవిస్తోంది. కానీ, ఇటీవల స్టేట్‌మెంట్ నమోదుచేయాలంటూ మా అమ్మను పోలీస్‌స్టేషన్‌కు పిలిపించారు. అక్కడికి వెళ్లిన ఆమె మళ్లీ తిరిగి రాలేదు. తన కోసం పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన ఆమెను కలుసు కోలేకపోయాను. నా తల్లికి సంబంధించిన కేసు ఇంకా సుప్రీంకోర్టులో పెండింగ్‌లోనే ఉందని పోలీసులకు చెప్పేందుకు ప్రయత్నించా. అయి నప్పటికీ ఆమెను విడుదల చేసేందుకు వారు నిరాకరించారు. మా అమ్మ ఎక్కడుందో తెలియ దం లేదు. తనని కోర్టులో హాజరుపరచాలని కోరుతున్నా" అని బాధితుడు పిటిషన్‌లో పేర్కొన్నాడు.

# మాచర్ల మున్సిపల్ ఛైర్మన్ పీఠం టీడీపీ కైవసం



**మాచర్ల, విశాఖ సమాచారం:** పల్నాడు జిల్లాలోని మాచర్ల మున్సిపల్ ఛైర్మన్ పీఠాన్ని టిడిపి కైవసం చేసుకుంది. ఛైర్మన్‌గా 29వ వార్డు కౌన్సిలర్ షేక్ మదార్ సాహెబ్.. వైస్ ఛైర్‌పర్సన్‌గా ఎర్రకుల సిద్ధమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఛైర్మన్‌గా ఉన్న తురకా కిషోర్ పదవి కోల్పోవడంతో ఎన్నిక నిర్వహించారు.



# సిక్కిం వరదల్లో చిక్కుకుపోయిన విజయనగరం తహసీల్దార్

**విజయనగరం :** సిక్కిం వరదల్లో విజయనగరం తహసీల్దార్ కూర్మనాథ రావు చిక్కుకుపోయారు.తహసీల్దార్ కూర్మనాథ్ వేసవి సెలవుల్లో కుటుంబంతో సిక్కిం గ్యాంగ్ టక్ పర్యటనకు వెళ్లారు. రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల పర్యాటక ప్రాంతానికి వెళ్లే మార్గం వరద నీటితో మూసుకుపోయింది. దీంతో వారు హోటల్లో సురక్షితంగా ఉన్నారు. రూట్ క్లియర్ అయితే తిరిగి గ్యాంగ్టక్ చేరుతారు. కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, సిక్కిం డీజీపీ, ఏపీ కమిషనర్ అర్జా శ్రీకాంత్ సహాయక చర్యలు చేపట్టారు.

# కోవిడ్ కట్టడికి సర్వ సన్నద్ధం

(మొదటి పేజీ తరువాయి)

కోవిడ్ పరీక్షలు నిర్వహిస్తున్నామని అధికారులు తెలిపారు. పరీక్షలు చేయడానికి అవసరమయ్యే వీటీఎం (వైరల్ ట్రాన్స్‌మిషన్ మీడియా) కిట్లు, ఆర్‌ఎన్‌ఏ ఎక్స్ట్రాక్షన్ కిటు, ఆర్టీపీసీఆర్ కిట్ల లభ్యతపై కృష్ణబాబు వాకబు చేశారు. పరిస్థితిని బట్టి రోజుకు వెయ్యి మందికి పక్షలు చేసేందుకు తగు చర్యలు చేపట్టాలని కృష్ణబాబు ఆదేశించారు. పాత జీజీహెచ్ లలో రోజుకు 100 చొప్పున, కొత్త జీజీహెచ్ లలో రోజుకు 50 చొప్పున పరీక్షలు చేసేందుకు అవసరమైన కిట్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. ఈ మేరకు నెల రోజులకు అవసరమయ్యే కిట్లను ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. వివిధ జీజీహెచ్ లలో ఉన్న వీఆర్‌డీయిల్ పరీక్షా శాలలు, ఆక్సిజన్ ప్లాంట్లను అవసరాల మేరకు అందుబాటులో ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో వివిధ రకాల పరీక్షా కిట్లు, పీపీఈ, మందులు, వెంటిలేటర్లు, ఎన్95 మాస్కుల లభ్యతను సమీక్షించారు. ప్రస్తుతం 2 లక్షలకు పైగా అందుబాటులో ఉన్న పీపీఈ కిట్లు, 60 వేలకు పైగా అందుబాటులో ఉన్న వీటీఎం కిట్లను అవసరాల మేరకు వివిధ జీజీహెచ్ లకు అందజేయాలని ఆయన సూచించారు. వివిధ రాష్ట్రాల్లో కోవిడ్ వ్యాప్తి, రోజువారీ పరీక్షల తీరును నిశితంగా గమనించాలని, రాష్ట్రంలో గత పది రోజులుగా బయటపడ్డ కేసుల వైనాన్ని విశ్లేషించాలని ఆయన ఆదేశించారు. సంబంధిత విభాగాలు, అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ఎటువంటి పరిస్థితిన్కైనా సమర్ధంగా ఎదుర్కోడానికి సిద్ధంగా ఉండాలని ఆయన అన్నారు. సమావేశంలో ఆరోగ్య , కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ జి.వీరపాండియన్, ఏపీఎంఎస్ ఐడీసీ మేనేజింగ్ డ్కెరెక్టర్ వి.గిరీశ, డీఎంఈ డాక్టర్ నరసింహం, పలువురు వైద్యాధికారులు పాల్గొన్నారు.

# కొల్లేరు వాసుల సమస్యకు మానవీయ కోణంలో పరిష్కారం

## - సీఎం చంద్రబాబు



**అమరావతి, విశాఖ సమాచారం:** పర్యావరణం పరంగా కీలకమైన కొల్లేరు సరస్సును తప్పక రక్షించుకోవాలని సీఎం చంద్రబాబు అన్నారు. కొల్లేరు వాసుల సమస్యలను మానవీయ కోణంలో పరిష్కరించాల్సి ఉందన్నారు. కొల్లేరుపై కేంద్ర సంస్థల ఆదేశాలు, పర్యావరణం, కాంటూరు అంశాలపై సోమవారం సీఎం సమీక్ష నిర్వహించారు. కాంటూరు పరిధి వల్ల 3 లక్షల మంది ప్రజలు సమస్యలు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. కొల్లేరు కాలుష్యం కాకుండా డ్రైన్ వాటర్‌కు ట్రీట్‌మెంట్ జరగాలన్నారు. "కొల్లేరు నీటిని సముద్రంలోకి తీసుకెళ్లే ఉప్పుటేరులో ఆక్రమణలు తొలగించాలి. కొల్లేరు పరిధిలో 20 వేల ఎకరాల జిరాయితీ, డీ పట్టా భూములు ఉన్నాయి. కాంటూరు సమస్య ఉన్నందున ముందుగా వీరికి న్యాయం జరిగేలా చూడాలి. రాష్ట్ర ప్రతిపాదనలను సీఈసీ, సుప్రీంకోర్టు ముందుంచి వారిని ఒప్పించాలి. పర్యావరణంతోపాటు ప్రజలకూ న్యాయం జరిగేలా కార్యాచరణ ప్రారంభించాలి. 2033 నాటికి రాష్ట్రంలో పచ్చదనం 37శాతానికి, 2047 నాటికి 50శాతం పెరగాలి" అని చంద్రబాబు అన్నారు.

### 5న కోటి మొక్కలు నాటాలి

ఈ నెల 5న కోటి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, కలెక్టర్లు పాల్గొనాలని ఆదేశించారు. బస్టాండు, రోడ్ల పక్కన, విద్యాసంస్థలు, ఆస్పత్రులు, ప్రభుత్వ కార్యాలయాల్లో ట్రీ గార్డులతో మొక్కలు నాటాలని సూచించారు.

# జీ-20కి భారత్ ఆతిథ్యం..

(మొదటి పేజీ తరువాయి)

అల్ ఖైదా చీఫ్ ఒసామా బిన్ లాడెన్‌కు కూడా పాక్ ఆశ్రయం ఇచ్చిందని ప్రియాంక పేర్కొన్నారు. అతడికి పాకిస్థాన్ ఏవిధంగా ఆశ్రయం కల్పించింది, నిధులు సమకూర్చడం, ఉగ్రవాదులకు శిక్షణనివ్వడం, ఉగ్రచర్యలను ప్రోత్సహించడం వంటి విషయాల గురించి ఓ డాక్యుమెంటరీ కూడా ఉందని.. దానిని అందరూ తప్పక చూడాలని వారికి తెలిపారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఎన్నోఏళ్లుగా భారత్ పోరాడుతోందని ప్రియాంక అన్నారు. ప్రపంచంలో శాంతి, ప్రజాస్వామ్యం, స్వేచ్ఛకి తప్ప ద్వేషం, ఉగ్రవాదానికి చోటు లేదని భారత్ విశ్వసిస్తోందని పేర్కొన్నారు. అక్కడి వారికి పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ తర్వాత పరిణామాల గురించి వివరించారు. పహల్గాం దాడికి ప్రతీకారంగా భారత బలగాలు 'ఆపరేషన్ సిందూర్' రూపంలో ఉగ్రస్థావరాలపై ఉక్కుపాదం మోపాయి. పీఓకే, పాక్‌లోని ఉగ్ర శిబిరాలను ధ్వంసం చేశాయి. తర్వాత పాక్ రెచ్చగొట్టే చర్యలను మన బలగాలు సమర్థమంతంగా తిప్పికొట్టాయి. ఈనేపథ్యంలోనే కేంద్రం పాక్‌పై దౌత్య యుద్ధాన్ని ప్రారంభించింది. అందులోభాగంగా భారత ప్రతినిధి బృందాలను విదేశాలకు పంపి ఉగ్రవాదాన్ని పోషిస్తున్న పాక్ చర్యలను వారి ముందు ఎండగడుతోంది.

# అమెరికా రాయితీలకు భారత్ కోత?

(మొదటి పేజీ తరువాయి)

భారత్ నుంచి దిగుమతి చేసుకుంటున్న ఉక్కు, అల్యూమినియంలపై 25 శాతం సుంకాలు విధిస్తున్నట్లు తొలుత ప్రకటించిన అమెరికా అధ్యక్షుడు ఈ సుంకాలను జూన్ 4 నుంచి 50 శాతానికి పెంచుతున్నట్లు ప్రకటించారు. దీనివల్ల 7.6 బిలియన్ డాలర్ల విలువైన భారత్ ఎగుమతులపై ప్రతికూల ప్రభావం పడనుంది. దీంతో అగ్రరాజ్యం రక్షణాత్మక వైఖరిని అవలంభిస్తోందని తప్పుబడుతూ భారత్ ప్రపంచ వ్యాణిజ్యసంస్థను ఆశ్రయించింది. సరికొత్త వాణిజ్య ఒప్పందానికి న్యూదిల్లీ - వాషింగ్టన్ అత్యంత సమీపంలోకి వచ్చినట్లు వార్తలొస్తున్న వేళ ఈ పరిణామాలు చోటుచేసుకోవడం గమనార్హం. అమెరికాకు వాణిజ్యలోటును తగ్గించేందుకు భారత్ చాలా రాయితీలను ఈ డీల్ ద్వారా ఆఫర్ చేసినట్లు ప్రచారం జరిగింది. కాగా ప్రస్తుతం అగ్రరాజ్యం అనుసరిస్తున్న చర్యలతో ఆ రాయితీలకు కోతలు విధించే అవకాశం ఉంది.

# తెలంగాణ ప్రజలకు రాష్ట్రపతి, ప్రధాని శుభాకాంక్షలు

(మొదటి పేజీ తరువాయి)

పార్టీ ప్రజా తెలంగాణ లక్ష్యం. తెలంగాణ ప్రతి పౌరుడి కలను నిజం చేసేందుకు నిబద్ధతతో ఉన్నాం. ఇందుకు మేము ఇచ్చిన గ్యారెంటీలే ప్రతీక' అని పేర్కొన్నారు.

**చంద్రబాబు, జగన్ శుభాకాంక్షలు**

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్, ఇతర మంత్రులు తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ ట్వీట్ చేశారు. "తెలంగాణలోని నా సోదర సోదరీమణులకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు" అని జగన్ పేర్కొన్నారు.

# ఈశాన్యం అతలాకుతలం

(మొదటి పేజీ తరువాయి)

పడుతున్నాయని నిపుణులు చెబుతున్నారు. అస్సాంలో 7 ప్రధాన నదులు ప్రమాదకర స్థాయిని మించి ప్రవహిస్తున్నాయి. 20కి పైగా జిల్లాల్లో వరద జలాలతో సుమారు 4 లక్షల మంది ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. గువాహటిలో శనివారం 24 గంటల్లోనే 11 సెంటీమీటర్లకు పైగా వర్షపాతం నమోద్కెంది. గత 67 ఏళ్లలో మే నెలలో ఒక్క రోజులో నమోద్కెన అత్యధిక వర్షపాతం ఇదే కావడం గమనార్హం. ఇక త్రిపుర రాజధాని అగర్తలలో ఎడతెగని వర్షంతో ఓ వ్యక్తి మ్యాన్‌హోల్‌లో పడి చనిపోయాడు. మూడు గంటల వ్యవధిలోనే 20 సెం.మీ.ల రికార్డు వర్షపాతం నమోద్కెనట్లు అధికారులు ఆదివారం తెలిపారు.

# 'పోలవరం-బనకచర్ల'పై కేంద్రం ముందుకు ఏపీ ప్రతిపాదనలు

(మొదటి పేజీ తరువాయి)

లాభనష్టాలను వివరించనున్నారు. భవిష్యత్తులో పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు స్వీయ ఆర్థిక ప్రాజెక్టుగా ఉంటుందని వెల్లడించనున్నారు. తెలంగాణ లేవనెత్తనున్న అభ్యంతరాలపై కూడా ప్రజెంటేషన్‌లో సమాధానం ఇచ్చే అవకాశం ఉంది.

# రూ.6,181 కోట్ల విలువైన రూ.2,000 నోట్లు ఇంకా రాలేదు

(మొదటి పేజీ తరువాయి)

ఇష్యూ ఆఫీసుల్లో మాత్రమే మార్చుకోవడానికి అవకాశం ఉంది. 2023 అక్టోబర్ 9 నుంచి ఆర్‌బీఐ ఇషఢ్య ఆఫీసుల్లో వీటిని స్వీకరించడం మొదలుపెట్టారు. వీటిని వ్యక్తులు, సంస్థల పేరిట నేరుగా ఖాతాల్లో డిపాజిట్ చేసుకోవడానికి అవకాశం కల్పించింది. దీంతోపాటు దేశవ్యాప్తంగా ఉన్న పోస్టాఫీసుల నుంచి కూడా ప్రజలు ఈ నోట్లను ఆర్‌బీఐకి పంపించి.. తమ ఖాతాల్లో నగదు క్రెడిట్ చేయించుకొనే అవకాశం కల్పించింది.

# ఇప్పటి వరకు 34.81 లక్షల మందికి రేషన్ సరకులు

## - మంత్రి నాదెండ్ల మనోహర్

**విజయవాడ, విశాఖ సమాచారం:** ఇప్పటి వరకు 34.81 లక్షల మందికి రేషన్ సరకులు అందించామని ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. 3.73 లక్షల మంది వృద్ధులు, దివ్యాంగులకు ఇంటింటికీ వెళ్లి రేషన్ సరకులు అందించామన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వృద్ధులు, దివ్యాంగులకు ఈ నెల 5లోగా రేషన్ ఇవ్వాలని డీలర్లను ఆదేశించినట్లు చెప్పారు. కొన్ని చౌకధరల దుకాణాల వద్ద సర్వర్ సమస్యలు తలెత్తాయని, వెంటనే పరిష్కరించి పంపిణీ కొనసాగించినట్లు చెప్పారు. ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు రేషన్ దుకాణాలు తెరిచే ఉంటాయని, పనులు మానుకొని రేషన్ దుకాణాలకు వెళ్లాల్సిన అవసరం లేదని చెప్పారు. కార్డుదారులకు మరింత సౌకర్యం కల్పిస్తూ.. ఏ దుకాణానికైనా వెళ్లి రేషన్ తీసుకునేలా పోర్టబులిటీ తీసుకొచ్చినట్లు తెలిపారు. ప్రతి డీలర్‌కు 10 శాతం ఎక్కువగా సరకులు సరఫరా చేసినట్లు చెప్పారు.

# సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం

## మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి




**ఘంటసాల, విశాఖ సమాచారం:** పాఠశాల విద్యార్థులకు రుచికరమైన, పౌష్టికాహార భోజనం అందించేందుకు సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. సోమవారం మంత్రి నాదెండ్ల మనోహర్ కృష్ణా జిల్లా ఘంటసాల మండలం కొడాలి మార్కెట్ యార్డు పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. జూన్ 12 నుంచి 41 వేల స్కూళ్లు, 4వేల సంక్షేమ హాస్టళ్లలో సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. అన్నదాతల గౌరవం పెంచేలా వారి చేతుల మీదుగానే బియ్యం పంపిణీ చేస్తామని మంత్రి ప్రకటించారు. దేశానికి వెన్నెముక రైతు అని, రైతు లేనిదే రాష్ట్రం లేదని, అటువంటి రైతాంగానికి అండగా నిలబడటం ప్రభుత్వ బాధ్యతని తెలిపారు.

అకాల వర్షాలు, వరస ప్రకృతి విపత్తులతో ఈ ప్రాంత రైతాంగం ఎంతలా నష్టపోయిందో కళ్లారా చూశామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్లపై ధాన్యాన్ని రాశులుగా పోసి కన్నీరు కార్చిన సందర్భాలు కోకొల్లలు. అన్నదాతల్లో ధైర్యం నింపడానికి ఆనాడు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఈ ప్రాంతాల్లో పర్యటించారు. తక్షణ నష్టపరిహారం రైతులకు చెల్లించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరినా వైసీపీ నాయకులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించారని మండిపడ్డారు.

# ప్రజా సమస్యలపై తక్షణం స్పందించాలి

(మొదటి పేజీ తరువాయి)

అర్జీలను స్వీకరిస్తూ, సంబంధిత అధికారులకు ఎండార్స్ చేసి శాశ్వత పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాస్థాయి అధికారులు అత్యంత ప్రాధాన్యతతో తక్షణమే అర్జీదారులతో మాట్లాడి శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతిరోజు అధికారులు శాఖాపరమైన సమీక్ష నిర్వహించి, పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ లో వచ్చిన అర్జీలకు శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అర్జీ పునరావృతం అయ్యిందంటే జిల్లా అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి భవానీ శంకర్, జి వి ఎమ్ సి అడిషనల్ కమిషనర్ వర్మ,వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు ప్రజల నుంచి వివిధ సమస్యలపై మొత్తం 253





వినతులు అందాయి. వాటిలో రెవెన్యూ శాఖకు చెందినవి 93ఉండగా, పోలీసు శాఖకు సంబంధించి21, జీవీఎంసీ సంబంధించి 77 ఉన్నాయి. అలాగే ఇతర విభాగాలకు సంబంధించి 62 వినతులు వచ్చాయి.

# దేశంలో 4 వేలకు చేరువైన కొవిడ్ కేసులు

**ఇంటర్నెట్ డెస్క్:** దేశంలో కొవిడ్ వ్యాప్తి రోజురోజుకీ పెరుగుతోంది. కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించిన గణాంకాల ప్రకారం జూన్ 2న ఉదయం 8 గంటల వరకు దేశవ్యాప్తంగా క్రియాశీల కేసుల సంఖ్య 3,900 మార్కును దాటి.. నాలుగు వేలకు చేరువలో ఉంది. కేరళ, మహారాష్ట్ర, దిల్లీ, గుజరాత్‌లలో కూడా కేసులు గణనీయంగా పెరుగుతున్నట్లు అధికారులు పేర్కొన్నారు. కేరళ, కర్ణాటకలో ఈ ఇన్ఫెక్షన్‌తో తాజాగా రెండు మరణాలు సంభవించినట్లు తెలిపారు. దీంతో 2025 జనవరి నుంచి దేశంలో కొవిడ్ మరణాల సంఖ్య 32కి చేరుకుంది. దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 2,188 మంది ఆస్పత్రుల నుంచి డిశ్చార్జి అయినట్లు పేర్కొన్నారు.

కేసుల సంఖ్య వేగంగా పెరుగుతుందని ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ.. అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. 24 గంటల్లో 360 కొత్త ఇన్ఫెక్షన్లు నమోదయ్యాయన్నారు. కాగా దేశంలో పెరుగుతున్న కొవిడ్ కేసులపై ఇటీవల ప్రపంచ ఆరోగ్యసంస్థ స్పందిస్తూ.. ప్రస్తుతం అందుబాటులో ఉన్న డేటా ప్రకారం ఇతర వేరియంట్లతో పోలిస్తే ఇది తీవ్రమైన అనారోగ్యానికి దారితీస్తుందన్న సూచనలు ఏమీ లేవని పేర్కొంది. ఇప్పటికే ఆమోదం పొందిన కొవిడ్ వ్యాక్సిన్లు ఈ వేరియంట్ లక్షణాలు, ప్రభావాన్ని కట్టడి చేయడంలో సమర్థంగా పనిచేస్తాయని భావిస్తున్నట్లు తెలిపింది.

# ఎస్సీ కమిషన్ చైర్మన్ గా జవహర్ ప్రమాణ స్వీకారం



**కొవ్వూరు, (విశాఖ సమాచారమ్):- నియోజకవర్గ బ్యూరో ఇంచార్జి కొల్లి చిన్నబాబు ):**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్గా మొట్ట మొదటిసారి మాదిగ సామాజిక వర్గానికి చెందిన కొత్తపల్లి శామ్యూల్ జవహార్ ని నియమించినందుకు చంద్రబాబు మరియు లోకేష్ లకు నియోజకవర్గ అభిమానులు ధన్యవాదములు తెలియజేశారు. అదేవిధంగా జవహర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# క్షయవ్యాధి నిర్మూలనకు అందరం కృషి చేద్దాం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ బ్యూరో):-** క్షయవ్యాధి రహిత జిల్లాగా మార్చేందుకు కలిసికట్టుగా కృషి చేద్దామని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టరేట్ తన ఛాంబరు లో "ఇంటెన్సిఫైడ్ టిబి క్యాంపెయిన్ - టీబీ ముక్త్ భారత్ అభియాన్-2025" పోస్టర్ ను జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి టీ బీ ముక్త్ భారత్ అభియాన్ ప్రోగ్రాం కింద ఎవరైనా టీబీ వ్యాధిగ్రస్తులను దత్తత తీసుకొని "నిక్షయ్ మిత్ర"గా రిజిస్ట్రేషన్ చేయించుకో వాల్సిందిగా ఆమె కోరారు. ఇంటెన్సిఫైడ్ టీబి ముక్త్ భారత్ క్యాంపెయిన్ లో భాగంగా జూన్ 4 న నుండి గ్రామ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ నుండి జిల్లా స్థాయి వరకు టి.బి. వ్యాధికి ఎక్కువగా గురయ్యే జనాభాను గుర్తించి లక్షణాలు ఉన్నవాళ్ళందరికి నాట్ పరికరాలపై కళ్ళ పరీక్ష చేయడం, వ్యాధి లక్షణాలు లేని వ్యక్తులకు ఎక్స్ రే తీయడం జరుగుతుందన్నారు. వ్యాధి నిర్ధారణ చేసుకుని మన భారత దేశాన్ని క్షయ వ్యాధి లేని దేశంగా తీర్చిదిద్దాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమం లో పెద్దఎత్తున వైద్య ఆరోగ్య సిబ్బంది అందరు పాల్గొనాలని కలెక్టర్ ఆదేశించారు. చివరిగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా క్షయ వ్యాధి లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పౌష్టికాహారం తదితర సమాచారంతో కూడిన గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో జిల్ల వైద్య ఆరోగ్య శాఖ అధికారి మరియు డిస్ట్రిక్ట్ లెప్రసీ ఎయిడ్స్ మరియు టీబీ అధికారి డాక్టర్.ఎం స్ వి కే. బాలాజీ, డాక్టర్ సి.హెచ్. ధాత్రి ప్రియ , వైద్య అధికారి డాక్టర్ ఎల్ శ్రావణ శ్రీ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంను కలిసిన డీజీపీ హరీష్



**అమరావతి, (విశాఖ సమాచారమ్):-** ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. పూర్తి స్థాయి డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన హరీష్ కుమార్ గుప్తా సీఎంను ఉండవల్లి నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా డీజీపీకి సీఎం శుభాకాంక్షలు తెలిపారు.

**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

ప్రకటన నెం. eT-SrDME-WAT-313-2025

**పని పేరు:** వాల్తేరు డివిజన్‌లో ఓర్ ఎక్స్ఛేంజ్ కాంప్లెక్స్ (OEC) సెంట్రల్ సిక్ లైన్ (CSL) మరియు విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ సైడింగ్ డిపోలు వద్ద BOXN & BOXNHL రకం వ్యాగన్లు నందలి అన్ని డోర్లలలో రెండు డోర్లు బ్లాకింగ్ మరియు మిగిలిన రెండు డోర్లు ఎత్తు తగ్గించుట మరియు విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ సైడింగ్ డిపో వద్ద ఇతర ప్రత్యేక మరమ్మతులు.

**పని విలువ సుమారు:** ₹ 19,17,15,690.02, బయానా: ₹ 11,08,600/-, పని పూర్తి చేయు కాలం: 18 నెలలు.

**టెండరు ముగింపు తేదీ మరియు సమయం:** 27.06.2025న 1500 గంటలకు.

ఇందుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు ఇ-టెండర్లకు సంబంధించి పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా తమ సంస్థ లెటర్ హెడ్స్ పైన, సకాలంలో అందునట్లు పంపినప్పటికి అంగీకరించబడవు. అట్టి అన్ని మాన్యువల్ ఆఫర్లు చెల్లుబాటు కానివిగా పరిగణించవడతాయి మరియు ఎలాంటి పరిశీలన లేకుండానే తిరస్కరించబడతాయి.

పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి.

సూచన: విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి ఏదైన మార్పులు / సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి 15 (పదిహేను) రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహానీయటమైనది.

సీనియర్ డివిజనల్ మెకానికల్ ఇంజనీరు (కోచింగ్) వాల్తేరు

PR-192/Q/25-26

## నేడు సంతబయలువెలసిన మత్స్య మాడుగులమ్మ పండగ

**జి.మాడుగుల, (విశాఖ సమాచారమ్):-** అల్లూరి సీతారామరాజు జిల్లా జి మాడుగుల మండలం సంతబయలు లో వెలసిన శ్రీ మత్స్యమాడుగులమ్మ అమ్మవారి పండగ నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. తెల్లవారుజామునుంచి అమ్మవారి ఆలయం లో పూజలు ప్రారంభం అవుతాయని నీరోడ వలస. లో శతకం పట్టువద్ద అమ్మవారి ఘటలు కొలువు తీరుస్తారని తరువాత. అమ్మ వారికీ ఊరేంగింపుగా వెళ్లి సమర్పింస్త రాని తెలిపారు.

## బీమా చెక్కును అందజేసిన నాగబాబు



**మంగళగిరి, (విశాఖ సమాచారమ్):-** సోమవారం మంగళగిరి ఆర్ ఆర్ ఆర్ కన్వెన్షన్ సెంటర్లో జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్సీ కొణిదల నాగబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన క్రియాశీలక సభ్యులు ప్రమాదవశాత్తు మరణించిన కుటుంబ సభ్యులకు చెక్కులు పంపిణీ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నంలో జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ లిపంచకర్ల రమేష్ బాబు సహకారంతో పెందుర్తి నియోజకవర్గం సబ్బవరం మండలం నారపాడు బలిజిపాలెం గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు మరణించిన కీర్తిశేషులు కోసూరి సూర్యారావుకి జనసేన పార్టీ క్రియాశీలకు సభ్యత్వం ఉండడం వల్ల ఐదు లక్షల రూపాయల బీమా చెక్‌ను కొణిదల నాగబాబు చేతుల మీదుగా మరణించిన నామినిగా నమోదు చేసుకున్న ఆయన సతీమణి కోసూరు మంగమ్మకి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు క్రియాశీలక వాలెంటైర్ లిబలిరెడ్డి రామకృష్ణ, పల్లి మంగరాజు, జెట్టి అప్పలరాజు, కాపు శెట్టి సత్తిబాబు, సాలాపు శ్రీను మొదలగు సబ్బవరం నాయకులు పాల్గొనడం జరిగింది.

## మృత దేహం లభ్యం



**పరవాడ, (విశాఖ సమాచారమ్):-** విశాఖపట్నం అక్కయ్యపాలెం కి చెందిన జి ధనపాల్ బాలాజి అనే ఆసామి పరవాడ, ఫార్మాసిటీ నందు ఆప్టింగ్ డ్రైవర్ గా పనిచేస్తున్నట్లుగా సీఐ మల్లికార్జునరావు ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం మధ్యాహ్నం సమయంలో బాగా మద్యం సేవించినందున, స్పృహ కోల్పోయి లంకెలపాలెం ఏరియాలో బ్రిడ్జి దగ్గరలో చనిపోయినాడు, ఇతని యొక్క బంధువులు ఎవరైన ఉంటే పరవాడ పోలీస్ వారికి తెలియపరచ వలిసినిదిగా కోరారు. ప్రస్తుతం అనకాపల్లి ఎన్టీఆర్ ఆస్పత్రి లో మృతదేహాన్ని భద్రపరిచినట్లు తెలిపారు. ఇతని గురించి తెలిసిన వ్యక్తులు పరవాడ పోలీసు స్టేషన్ లో సంప్రదించవలెను.

# నేడు మాడుగుల మోదకొండమ్మ జాతర మహోత్సవం

- ఆలయ కమిటీ ద్వారా ఉత్సవాలకు భారీ ఏర్పాట్లు
- గ్రామం మొత్తం పలు సాంస్కృతిక, వినోద కార్యక్రమాలు
- బంధుమిత్రుల రాకతో ఊరంతా సందడే సందడి
- విద్యుత్ కాంతులతో మెరిసిన మాడుగుల



**వి.మాడుగుల, విశాఖ సమాచారమ్:** ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం మాడుగుల మోదకొండమ్మ జాతర మహోత్సవం ఈనెల 3వ తేదీన మంగళవారం జరగనుంది. ప్రతి ఏటా ఆనవాయితీగా నిర్వహించే అమ్మవారి జాతర మహోత్సవం ఈసారి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భారీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ చైర్మన్ పుప్పాల అప్పలరాజు తెలిపారు . మాడుగుల మోదకొండమ్మకు ప్రత్యేక చరిత్ర ఉంది. వందల ఏళ్ళ క్రితమే మాడుగుల ప్రాంతాన్ని పాలించిన ఒడిస్సా రాజులు అప్పట్లోనే అమ్మవారిని భక్తిగా కొలిచే వారని చరిత్ర చెబుతోంది. అప్పట్లో మొదట కోటలో రాజులు అమ్మవారికి పూజ కార్యక్రమాలు నిర్వహించేవారు. ఎక్కడినుండి ఏజెన్సీ ప్రాంతానికి ఘట్టాలు తీసుకుని వెళ్లి పూజా కార్యక్రమాలు నిర్వహించేవారు. ఆ సమయంలో ఒకసారి సంస్థానాధీశులు ఏజెన్సీ ప్రాంతానికి చేరుకుని అమ్మవారికి పూజలు నిర్వహించి తిరిగి మాడుగుల చేరుకున్నారు. కానీ తిరిగి వచ్చే సమయంలో పూజా సామాగ్రితో పాటు బంగారు చెంబు మర్చిపోయి తిరిగి వచ్చి విషయాన్ని గ్రహించి మంత్రిని మినుములూరు ప్రాంతానికి వెళ్లి బంగారు చెంబు తీసుకురమ్మని ఆదేశించారట. మంత్రి తిరిగి అక్కడికి చేరుకున్న సమయంలో అమ్మవారు తన అక్కచెల్లెళ్లతో మాట్లాడుతున్నారని మర్చిపోయిన బంగారు చెంబు విషయమై చెప్పేసరికి అమ్మవారు ఆగ్రహంతో ఆ చెంబు తన్నగా ప్రస్తుతం మాడుగుల్లో ఉన్న దేవాలయం వద్ద పడిందని దీంతో రాజులు అక్కడ చిన్నపాటి గుడిని నిర్మించాలని పూర్వీకులు కథనం. అప్పటినుండి దసలవారీగా ఆలయం అభివృద్ధి చెందింది.

కొన్నేళ్ల క్రితం మాడుగుల తాసిల్దారుగా పనిచేసిన అంపన్న ఆలయ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారు. పురాతనమైన చిన్న దేవాలయం స్థానంలో అతిపెద్ద దేవాలయం నిర్మించడానికి గ్రామస్తుల సహకారం తీసుకున్నారు. దీంతో అప్పట్లో బాడుగలకు చెందిన వ్యాపారులు విరాళాలతో అమ్మవారి ఆలయ నిర్మాణం జరిగింది. కాగా రాష్ట్రంలో అనేక గ్రామ దేవతలు గ్రామదేవతల ఆలయాలు ప్రసిద్ధి చెందినప్పటికీ మాడుగుల అమ్మవారి విగ్రహం ప్రత్యేకత సంతరించుకుంది. చోడవరం కి చెందిన శిల్పి ఎల్లయ్య అమ్మవారి విగ్రహాన్ని ఎంతో ఆకర్షణీంగా రూపొందించారు. ఆమె చల్లటి చూపుతోనే గ్రామస్తులు ఆనందంగా ఆయురారోగ్యాలతో జీవిస్తున్నారని భక్తులు నమ్మకం. తిరుమల శ్రీవారి దర్శనాలు మాదిరిగానే మాడుగుల అమ్మవారిని దర్శించుకున్న భక్తుల సంఖ్య ఇటీవల ఆకర్షణీంగా పెరిగింది. అమ్మవారికి ఆది మంగళ వారాలు సిస్టం కావడంతో ఈ రెండు రోజుల్లో అనేక దూర ప్రాంతాల నుండి భక్తులు అమ్మవారి మొక్కుబడులు, ముడుపులు చెల్లించుకోవడానికి పెద్ద సంఖ్యలో విచ్చేస్తున్నారు.

# గిరిజన సమస్యలపై అలుపెరగని పోరాటం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** ఆంధ్రప్రదేశ్ గిరిజన సహకార సంస్థ చైర్మన్ జిసిసి కిడారి శ్రావణ్ కుమార్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి గిరిజన సమస్యలపై వివరించడం జరిగింది సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా చేపట్టాలని విన్నవించిన సూర్య దిన పత్రిక ఉత్తరాంధ్ర ప్రతినిధి ఓలేసి ప్రసాద్ రావు. ఇంకా కొద్దిపాటి చిన్న సమస్యలను ఆయన అప్పటికి అప్పుడు స్పందించి అధికారులతో నేరుగా మాట్లాడి ఆ సమస్యను పరిష్కరించడం ఆయన కూడా ప్రత్యేక ధన్యవాదాలు.

కిడారి శ్రావణ్ కుమార్ గారు ఆంధ్రప్రదేశ్ గిరిజన సహకార సంస్థ చైర్మన్‌గా ఉన్నారు. ఆయన గిరిజన సమస్యలపై సానుకూలంగా స్పందించి, వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారని, ముఖ్యంగా చిన్న సమస్యలపై నేరుగా అధికారులతో మాట్లాడి పరిష్కారాలు అందిస్తున్నారని ప్రత్యేకంగా గుర్తించాలి.

అయన గిరిజనుల అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలను చేపట్టారు.

సామాజిక సేవలు: కిడారి శ్రావణ్ కుమార్ గారు గిరిజనుల సంక్షేమానికి సంబంధించి అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

సమస్యల పరిష్కారం: ఆయన గిరిజనుల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించడానికి ప్రభుత్వ అధికారులతో సమన్వయం చేస్తారు.

ప్రజా సంబంధాలు: ఆయన ప్రజలతో నేరుగా సంబంధం పెట్టుకుని, వారి అవసరాలను అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తారు.

నవీనత: కిడారి శ్రావణ్ కుమార్ గారు గిరిజనుల అభివృద్ధి కోసం ఆధునిక పద్ధతులను అవలంబిస్తున్నారు, తద్వారా వారు సమాజంలో మరింత ముందుకు సాగగలుగుతారు.

ప్రేరణ: ఆయన నాయకత్వం కింద, గిరిజనులు తమ హక్కులను తెలుసుకోవడం మరియు వాటిని సాధించడానికి ప్రేరణ పొందుతున్నారు.

ఈ విధంగా, కిడారి శ్రావణ్ కుమార్ గిరిజనుల సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తున్నారు.

# మత్స్యకార అమ్మవారిని దర్శించుకున్న "వాసుపల్లి"

- ✔ విగ్రహశిల్పి పోలరాజు ను సత్కరించిన మాజీ ఎమ్మెల్యే గణేష్ కుమార్
- ✔ మత్స్యకారులంటే చంద్రబాబు కెప్పుడూ చిన్నచూపే
- ✔ సంక్షేమ పథకాలపై 50శాతం కోత తగదు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** ఉత్తరాంధ్ర మత్స్యకారుల జాతరోత్సవానికి మాజీ ఎమ్మెల్యే, దక్షిణ వైసీపీ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ సోమవారం హాజరై శ్రీ పోలమాంబ భూలోక మాత, కొత్తమాంబ అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ మేరకు ఆ విగ్రహాలను ఎంతో దేదీప్యమానంగా తీర్చిదిద్దిన శిల్పి చింతపల్లి చిన పోలరాజు ను మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్కుమార్ అభినందిస్తూ శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ముందుగా వాసుపల్లికి మత్స్య పారిశ్రామికుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు, మాజీ కార్పొరేటర్ చింతపల్లి పోతురాజు (పులి), ఉపాధ్యక్షుడు కాసరపు వెంకటేశ్వరరావు (వాసు) ఘన స్వాగతం పలికారు. దగ్గరుండి అమ్మవార్ల దర్శనం కల్పించి ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ 14వ తేదీ వరకు శ్రీ పోలమాంబ భూలోక మాత, కొత్తమాంబ అమ్మవార్ల వార్షిక త్రైవార్షిక మహోత్సవాలు ప్రతి ఏటా వైభవంగా నిర్వహిస్తారన్నారు. తమ జాలరి కులం ఇక్కడి స్థానిక అమ్మవార్లను భక్తిశ్రద్ధలతో ఆరాధిస్తూ ప్రత్యేక పూజలు చేస్తామన్నారు. అటువంటి ప్రసిద్ధ గాంచిన అమ్మవార్లను రూపుదిద్దిన తమ మత్స్యకారుడు కావడం గర్వకారణం అన్నారు. కేవలం వేటకు వెళ్లడమే వృత్తిగా కాకుండా ఇటువంటి గొప్ప విగ్రహాలు తయారు చేసే శిల్పిగా కూడా తమ వర్గంలో ఉండడం విశేషం అన్నారు. శిల్పి చినపోలరాజును మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని వాసుపల్లి తెలిపారు. సముద్రంలో వేటకు వెళుతూ ప్రాణాలు పణంగా పెట్టే జీవనం సాగించే మత్స్యకార బతుకులు గాలిలో దీపం అన్నారు. అటువంటి మత్స్యకారులంటే చంద్రబాబుకు ఎప్పుడూ చులకన బావనేనన్నారు. గతంలో కూడా తమ వర్గాన్ని ఎస్టీలో చేర్చమంటే ఇదే విశాఖకు వచ్చిన చంద్రబాబు అవమానించాడని గుర్తు చేశారు. మళ్లీ అబద్ధాలు, మోసంతో ఇతర పార్టీలతో జతకట్టి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు గతంలో జగనన్న అందించిన మత్స్యకార భరోసా లో కోత విధించడం దుర్మార్గమన్నారు. అమలు చేయలేని పథకాలు రెట్టింపు చేసి సగానికి పైగా అర్హులని తప్పించడమే బాబు వెన్నుపోటు తనానికి నిదర్శనం అన్నారు. మత్స్యకారులు అంటే ఎంతో ప్రేమ ఆప్యాయతలు కనబరిచే జగన్మోహన్ రెడ్డి వారి అభివృద్ధి, సంక్షేమానికి సహాయ సహకారాలు అందించారనీ మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ గుర్తు చేశారు. మళ్లీ అధికారంలోకి వచ్చేది వైఎస్ఆర్సిపి ప్రభుత్వమేనని ఘంటాపదంగా స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో 37వార్డు కార్పొరేటర్ చెన్నా జానకి రామ్, మత్స్య పారిశ్రామికుల సంక్షేమ సంఘం ప్రతినిధులు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు సనపల రవీంద్ర, వైయస్సార్సీపి స్థానిక వైసిపి నాయకులు దశమంతుల చిన్ని, దశమంతుల మాణిక్యాలరావు, వేణు, కే. సాగర్, గనగల రామరాజు, దయ కుమార్, చేపల రాజు, చింతకాయల వాసు తదితరులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ వినతుల ఆడిట్‌ను పూర్తిచేయాలి

- అధికారులకు జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ ఆదేశాలు
- వినతుల పరిష్కార వేదికకు 143 వినతులు
- సత్వర పరిష్కారానికి జిల్లా కలెక్టర్ ఆదేశాలు



**విజయనగరం, (విశాఖ సమాచారమ్):-** ప్రజా వినతుల పరిష్కార వేదికలో ప్రజల నుంచి అందిన వినతులకు సత్వర పరిష్కారం చూపడంతో పాటు వాటిని అర్జీదారులు సంతృప్తి చెందే రీతిలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రజా వినతులు పరిష్కారం చేసేటపుడు ప్రభుత్వం నిర్దేశించిన విధంగా అన్ని పద్ధతులను పాటిస్తూ వాటిని పరిష్కరిస్తున్నారా లేదా అనే అంశంపై వినతుల ఆడిట్ పూర్తిచేయాలని చెప్పారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అందిన వినతుల పరిష్కారంపై కలెక్టర్ సోమవారం జిల్లా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వినతుల స్వీకరణ కార్యక్రమానికి హాజరుకాని జిల్లా అధికారులపై క్రమశిక్షణ చర్యలకు సిఫారసు చేస్తామన్నారు.

జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్, జాయింట్ కలెక్టర్ సేదుమాధవన్ తదితరులు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. డి.ఆర్.ఓ. మురళీ, డిప్యూటీ కలెక్టర్‌లు సవరమ్మ, వెంకటేశ్వరరావు, నూకరాజు, ప్రమీల గాంధీ తదితరులు వినతుల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా వినతుల పరిష్కార వేదికకు వివిధ వర్గాల ప్రజల నుంచి 143 వినతులు అందాయి. రెవిన్యూ శాఖకు సంబంధించి 65, డి.ఆర్.డి.ఏ.కు 14, మునిసిపల్, పంచాయతీరాజ్ శాఖలకు 7 చొప్పున, పాఠశాల విద్యకు 5, ఆసుపత్రి సేవలకు సంబంధించి 4, ఇతర శాఖలకు సంబంధించి 35 వినతులు అందాయి. ఆయా వినతుల పరిష్కారం కోసం చర్యలు చేపట్టాలని కలెక్టర్, జె.సి.లు అధికారులను ఆదేశించారు.

# వెన్నుపోటు దినం పోస్టర్ ఆవిష్కరణ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం జిల్లా కార్యాలయంలో జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు పేడాడ రమణి కుమారి ఆధ్వర్యంలో జిల్లా మహిళా విభాగం సమన్వయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో విశాఖపట్నం జిల్లా పార్టీ అధ్యక్షులు,విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు, జిల్లా పరిషత్ చైర్మన్,ఉత్తరాంధ్ర మహిళా రీజినల్ కోఆర్డినేటర్, సుభద్ర, శాసనమండలి సభ్యురాలు, వైఎస్ఆర్సిపి రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు వరుదు కళ్యాణి పాల్గొన్నారు. అనంతరం వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి వర్యులు వై.యస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు చంద్రబాబు నాయుడు 12నెలలు కాలంలో రాష్ట్ర ప్రజలను మోసగించిన తీరును ఎండగడుతూ జూన్ 4వ తేదీన జరిగే "వెన్ను పోటు దినంకు" సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, నియోజకవర్గం మహిళా విభాగం అధ్యక్షురాలు,రాష్ట్ర పార్టీ కార్యవర్గం సభ్యులు నగర జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులు, రాష్ట్ర అనుబంధ విభాగాల కమిటీ సభ్యులు ,వార్డు అధ్యక్షులు,మహిళా విభాగం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

2nd pages1.qxd 6/2/2025 8:42 PM Page 4



విశాఖ సమాచారమ్
మంగళవారం 3-6-2025

# బంగ్లాలో గందరగోళం!

బంగ్లాదేశ్‌లో గత ఆగస్టు తిరుగుబాటు తర్వాత ఏర్పడిన తాత్కాలిక ప్రభుత్వం ఇష్టానుసారం నిర్ణయాలు తీసుకుంటున్నది. నోబెల్ శాంతి బహుమతి గ్రహీత, ఆర్థిక నిపుణుడు మహమ్మద్ యూనస్ ప్రధాన సలహాదారుగావున్న అక్కడి ప్రభుత్వం తప్పుడు నిర్ణయాలను నిరసిస్తూ సుమారు వారం రోజులుగా దేశవ్యాప్తంగా సమ్మె సాగుతోంది. ఈలోగా అమెరికా ఒత్తిడికి లొంగి లోపాయకారీగా సెయింట్ మార్టిన్స్ దీవిని కట్టబెట్టేందుకు యూనస్ పావులు కదిపారు. అంతేకాదు... దాని ఆదేశాలతో చిట్ట గాంగ్ – రఖినే కారిడార్‌ను 'మానవతా సాయం' అందించటానికి వీలుగా అప్పగించాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ రెండిరటిపైనా దేశంలో తీవ్ర నిరసనలు వ్యక్తంకావటంతో పాటు సైన్యం నుంచి సైతం వ్యతిరేకత వచ్చింది. పర్యవసానంగా పది నెలలకు పైగా బాధ్యత లేని అధికారం చలాయిస్తున్న ప్రభుత్వం చిక్కుల్లో పడిరది. గత్యంతరంలేని స్థితిలో తన నిర్ణయాలను వెనక్కు తీసుకుంది. తాత్కాలిక ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది మొదలు దేశంలో వరస వైపరీత్యాలు చోటు చేసుకుంటున్నాయి. ఛాందసవాదులు కత్తులు కటార్లతో రోడ్లపైకొచ్చి ముస్లిం మహిళలు బురఖా ధరించాలని హుకుం జారీచేస్తూ హడావిడి మొదలుపెట్టారు. దాన్ని బేఖాతరు చేసిన మహిళలను నడిరోడ్డుపై దండిరచటం, జైళ్లపాలు చేయటం కొనసాగాయి. మైనారిటీ హిందువులపై దాడులు, దౌర్జన్యం, అక్రమ అరెస్టులు మామూలే.

వీటని సరిదిద్దటానికి బదులు అంతా మీడియా సృష్టి అని యూనస్ దబాయింపులకు దిగారు. ఒకనాడు తూర్పు పాకిస్తాన్‌గా వున్న తమపై పాక్ పాలకుల అకృత్యాలను మరిచి, దాన్ని నెత్తినపెట్టుకోవటం మొదలుపెట్టారు. చైనాకు పోయి దాంతో మరింత సాన్నిహిత్యానికి ప్రయత్నించారు. దేశానికి పనికొచ్చేదేదో, ప్రయోజనకరమైనదేదో గ్రహించి నిర్ణయాలు తీసుకోవటం మాని భారత్‌ను చీకాకు పెట్టడమే లక్ష్యంగా యూనస్ వ్యవహారశైలివుంది. ఎల్లకాలమూ ఇలాగే సాగిపోతుందనుకుంటే చెల్లదు. పాత ప్రభుత్వం పతనమై పది నెలలు దాటుతున్నా ప్రభుత్వం ఎన్నికల గురించి ఆలోచించదేమన్న ప్రశ్నలు మొదలయ్యాయి. 2026 మధ్య వరకూ ఎన్నికలు జరిపే ఉద్దేశం లేదన్నట్టు యూనస్ ప్రభుత్వం ఈమధ్య లీకులిస్తుండగా,బంగ్లా ఆర్మీ చీఫ్ వాకర్–ఉజ్–జమాన్ ఈ ఏడాది ఆఖరిలోగా ఎన్నికలు జరిగి తీరాలని నిర్దేశించారు. ప్రజాప్రభుత్వం అధికారంలోకొస్తే తాము తిరిగి బ్యారక్‌లకు వెళ్లిపోతామని ఒక సభలో మాట్లా డుతూ ఆయన ప్రకటించారు. సహజంగానే ఇది యూనస్‌కు మింగుడు పడలేదు. అలాగని ప్రభు త్వాన్ని నడపటం ఆయనకు చేతకావటం లేదు. ప్రభుత్వంలోని మత ఛాందసవర్గం, విద్యార్థి నాయకులు చెప్పినట్టల్లా చేస్తూ ఆయన ఇప్పటికే ప్రతిష్ఠ పోగొట్టుకున్నారు. షేక్ హసీనా నాయకత్వంలోని అవామీ లీగ్‌ను నిషేధిస్తూ తీసుకున్న నిర్ణయం ఆ బాపతే.

బంగ్లా అధీనంలోవున్న సెయింట్ మార్టిన్స్ దీవి వ్యూహాత్మకంగా కీలకమైనది. బంగాళాఖాతంలో మన దేశం, మయన్మార్ కూడా దీనికి సమీపంగా ఉంటాయి. పదివేలమంది బంగ్లా పౌరులు నివసించే ఈ దీవిలో సైనిక స్థావరాన్ని ఏర్పాటు చేసుకోవాలని అమెరికా ఏనాటి నుంచో కలలుగంటున్నది. హిందూ మహా సముద్రంలో డీగో గార్షియా దీవిలో స్థావరం ఉన్నా, బంగాళాఖాతంలో లేని లోటు దాన్ని పీడిస్తోంది. ఈ దీవిపై అమెరికా మాత్రమే కాదు... చైనా కన్ను కూడా పడిరది. మయన్మార్ సైతం వీల్కైతే దాన్ని గుప్పెట్లో పెట్టుకోవాలని చూస్తోంది. అంతర్జాతీయ సాగర చట్టాల ట్రిబ్యునల్ 2012లో ఈ దీవి బంగ్లాదేశ్‌కు చెందుతుందని, 12 నాటికల్ మైళ్ల మేర ప్రాంతం ఆ దేశానిదేనని తీర్పునిచ్చినా అడపా దడపా మయన్మార్‌తో సమస్యలు తప్పడం లేదు. ఆ దేశ సైన్యం అక్కడ మసిలే బంగ్లా పౌరులను అపహరించటం, కాల్పులు జరపటం రివాజుగా మారింది. దీన్ని అమెరికాకూ లేదా చైనాకూ అప్పగిస్తే మన దేశ భద్రతకు ముప్పు కలుగుతుంది.

కానీ యూనస్ భారత్‌పై వ్యతిరేకతతో ఈ దీవిని అమెరికాకు అప్పగించాలనుకున్నారు. ఈ ప్రతిపాదనను కూడా బంగ్లా సైన్యం తీవ్రంగా వ్యతిరేకించింది. దేశ భవిష్యత్తును నిర్దేశించే ఇలాంటి కీలక నిర్ణయాలు ఎన్నికైన ప్రభుత్వానికే వదలాలని సూచించింది. అలాగే చిట్టగాంగ్ – రఖినే కారిడార్ విషయంలోనూ సైన్యం పట్టుదలతో ఉంది. మయన్మార్‌లో సైనిక ముఠా ప్రభుత్వ దాడుల్లో చిక్కుకున్న రఖినే ప్రాంతానికి నిత్యావసరాలు, మందులు, ఆహారం అందించాలని ఐక్యరాజ్యసమితి పిలుపునిచ్చిన మాట వాస్తవం. అమెరికా సైతం ఈ కృషిలో పాలుపంచుకుంటామని తెలిపింది. అయితే ఈ మాటున కారిడార్ అనుపానులన్నీ అమెరికా తెలుసుకుంటుందన్నది బంగ్లా సైన్యం బెంగ.

తన నిర్ణయాలను హసీనాయే కాదు... బీఎన్‌పీ నేత ఖలీదా జియా, సైన్యం, పౌర సమాజం తీవ్రంగా వ్యతిరేకించటంతో యూనస్‌కు ఎటూ పాలుపోలేదు. అందుకే రాజీనామా బెదిరింపులకు దిగారు. కానీ దానికెవరూ కంగారు పడిన దాఖలా లేకపోవటంతో వెనక్కి తగ్గారు. నడమంత్రపు సిరిలా వచ్చిపడిన అధికారం అండతో దేశాన్ని భ్రష్టుపట్టించటం మానుకోవాలి. సాధ్యమైనంత త్వరగా ఎన్నికలు నిర్వహించటమే గౌరవప్రదమని గ్రహించాలి.

## పంచాంగం

మంగళవారం 3-6-2025
శ్రీ విశ్వావసు నామ సంవత్సరము
ఉత్తరాణాయణం, గ్రీష్మ రుతువు
జ్యేష్ఠ మాసం

| | |
|---|---|
| తిథి | : శు. అష్టమి రా. 9.57 |
| నక్షత్రం | : పూర్వ ఫాల్గుణి రా. 12.59 |
| వర్జ్యం | : ఉ. 7.37 ల 9.21 |

# పట్టుదలకు మారుపేరు ఆ వైద్యురాలు

1865లో, ఒక ప్రముఖ బ్రిటిష్ ఆర్మీ సర్జన్ మరణం తరువాత ఒక దిగ్భ్రాంతికరమైన ఆవిష్కరణ జరిగింది. విశిష్ట వృత్తి, వైద్య ఆవిష్కరణలకు ప్రసిద్ధి చెందిన డాక్టర్ జేమ్స్ బారీ జీవశాస్త్రపరంగా స్త్రీ అని తేలింది.

దశాబ్దాలుగా, డాక్టర్ బారీ పురుషుడిగా జీవించి పని చేశారు. ఇది సైనిక, వైద్య వృత్తిలో కొనసాగిన ఓ రహస్యం. అయితే ఈ విషయం బట్టబయలయ్యాక సహెూద్యోగులతోపాటు అందరినీ ఆశ్చర్యపరిచింది.

1789లో ఐర్లాండ్‌లో జన్మించిన బారీ అసలు పేరు మార్గరెట్ ఆన్ బల్క్ లీ (Margaret Ann Bulkley). ఆ రోజుల్లో మహిళలు ఉన్నత విద్య చదవడానికో వైద్యం చదవడానికి ఓ అవకాశం ఉండేది కాదు. అయితే మార్గరెట్ కు వైద్యశాస్త్రం చదవాలనుకుంది. తన సంకల్పం నెరవేరాలంటే ఏం చేయాలా అని ఆలోచించి ఓ అసాధారణ నిర్ణయం తీసుకుంది.

వైద్య వృత్తిలో కొనసాగించాలన్న ఆశయంతో మార్గరెట్ తాను మగాడినని చెప్పుకుంది. ఎవరికీ ఏ అనుమానమూ రాని విధంగా ప్రవర్తించేది. తన పేరుని జేమ్స్ బారీగా మార్చుకుంది. ఆమె ఎడిన్‌బర్గ్ విశ్వవిద్యాలయ వైద్య విద్యాలయంలో చేరి విజయవంతంగా పట్టభద్రురాలైంది.

బ్రిటిష్ సైన్యంలో చేరిన బారీ, ర్యాంకుల ద్వారా ఎదిగి, చివరికి




సైనిక ఆసుపత్రుల ఇన్‌స్పెక్టర్ జనరల్ అయ్యారు. బ్రిటిష్ సామ్రాజ్యం అంతటా సేవలందిస్తున్న బారీ, సైనికులు, రోగులకు మెరుగైన పరిశు భ్రత, పరిస్థితుల కోసం వాదించడంలో ప్రసిద్ధి చెందింది.

బారీ సాధించిన అత్యంత ముఖ్యమైన విజయాలలో ఒకటి దక్షిణాఫ్రికాలో జరిగింది. అక్కడ, బారీ విజయవంతంగా ఓ సిజేరియన్ ఆపరేషన్ నిర్వహించి, తల్లి, బిడ్డ ప్రాణాలను కాపాడారు. ఆఫ్రికాలో ఓ యూరోపియన్ వైద్యురాలు సిజేరియన్ ఆపరేషన్ చేయడం అదే తొలిసారిగా నమోదైంది.

వైద్యంలో ప్రతిష్టాత్మకమైన మహిళలకు కొన్ని ప్రత్యామ్నాయాలను అందించే సమాజంలో పురుషుడిగా జీవించడం అనేది ఎంచుకున్న మార్గానికి పూర్తి నిబద్ధత. బారీ మృతదేహాన్ని ఖననం చేయడానికి కావలసిన ఏర్పాట్లు చేసిన ఓ నర్సు ఓ సత్యాన్ని కనుగొంది. బారీ మగ కాదు స్త్రీ అని ఆమె తెలుసుకుంది. అక్కడున్న వారికి ఈ నిజాన్ని చెప్పింది. ఆమె మాట విని అందరూ ఆశ్చర్యపోయారు.

మార్గరెట్ ఆన్ బల్క్ లీగా జన్మించిన జేమ్స్ బారీ జీవితం, 19వ శతాబ్దంలో మహిళలు ఎదుర్కొన్న అపారమైన అడ్డంకులను హైలైట్ చేస్తుంది. వైద్య రంగానికి ఒక వ్యక్తి ఎంతగా దోహదపడిందో అనే దానికి ఆమె సాహస నిర్ణయం ఓ ఉదాహరణ.

బారీ కథ వైద్య చరిత్రలో ఒక ముఖ్యమైన భాగంగా మిగిలిపోయింది.

మార్గరెట్ అన్నే బల్క్ లీ 1789లో జన్మించి 1865 జూలై 25న మరణించింది. బ్రిటిష్ సైన్యంలో సైనిక సర్జన్. ఐర్లాండ్ కార్క్ నగరం నుండి వచ్చిన ఆమె ఎడిన్‌బర్గ్ మెడికల్ స్కూల్ విశ్వవిద్యాలయం నుండి వైద్య పట్టా పొందింది. దక్షిణాఫ్రికాలోని కేప్‌టౌన్‌లోను, తరువాత బ్రిటిష్ సామ్రాజ్యంలోని అనేక ప్రాంతాలలో పనిచేసింది. పదవీ విరమణకు ముందు, ఆమె బ్రిటిష్ సైన్స్ రెండవ అత్యున్నత వైద్య కార్యాలయం అయిన సైనిక ఆసుపత్రులకు ఇన్‌స్పెక్టర్ జనరల్ (బ్రిగేడియర్‌కు సమానం) హెూదాకు ఎదిగింది. గాయపడిన సైనికులకు మాత్రమే కాకుండా, స్థానిక నివాసితుల పరిస్థితులను కూడా బారీ మెరుగుపరిచింది.

– యామిజాల జగదీశ్

# సైక్లింగ్‌తో బహుముఖ ప్రయోజనాలు

## నేడు ప్రపంచ సైకిల్ దినోత్సవం సందర్భంగా..




సైకిల్ బహుముఖ ప్రజ్ఞ, ప్రత్యేకతను, అలాగే రవాణా మార్గంగా దాని విశ్వసనీయత, స్థిరత్వాన్ని గుర్తించడానికి ప్రతి సంవత్సరం జూన్ 3న ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ సైకిల్ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ప్రపంచ సైకిల్ దినోత్సవ వేడుకలు ప్రజలకు విలక్షణమైన, మన్నికైన స్థిరమైన రవాణా విధానాన్ని అందించినందుకు సైకిల్‌ను గౌరవిస్తాయి. ప్రొఫెసర్ లెస్జెక్ సిబిల్స్కి ప్రపంచ సైకిల్ దినోత్సవాన్ని అభివృద్ధి చేశారు, దీనిని జూన్ 3, 2018న న్యూయార్క్‌లో జరిగిన ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో మొదటిసారిగా జరుపుకున్నారు. ఈ రోజు ప్రత్యేక అంశం ఏమిటంటే దీనిని ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారు. సైక్లింగ్ మనకు శారీరకంగా , మానసికంగా మంచిది, ఇది చుట్టూ తిరగడానికి చౌకైన , సులభమైన మార్గం. పర్యావరణ అనుకూల రవాణా సాధనం. సైక్లింగ్ మీ జీవనశైలిని ఆరోగ్యంగా చేస్తుంది. మీరు క్రమం తప్పకుండా జిమ్ చేసే వ్యక్తి కాకపోతే అద్భుతమైన వ్యాయామంగా పరిగణించవచ్చు.

ప్రపంచ సైకిల్ దినోత్సవాన్ని ప్రజలు తమ శారీరక దృఢత్వాన్ని కాపాడుకోవడానిక, ఆరోగ్యకరమైన జీవనశైలిని గడపడానికి ప్రోత్సహించడానికి జరుపుకుంటారు. క్రమం తప్పకుండా శారీరక శ్రమ చేయడం వల్ల మధుమేహం, గుండె జబ్బులు, మానసిక అనారోగ్యం, ఆర్థరైటిస్, ఇతర వ్యాధుల నివారణ, నిర్వహణలో సహాయపడుతుంది. పోషకాహారంతో క్రమం తప్పకుండా సైకిల్ తొక్కడం ద్వారా మీరు అనేక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చు. ఐక్యరాజ్యసమితి అనేక కారణాల వల్ల ప్రపంచ సైకిల్ దినోత్సవాన్ని ఏర్పాటు చేసింది. ఇది ఎంత ప్రాథమికమైనదైనా, సమాజంపై సైకిల్ ప్రభావం చాలా పరివర్తన కలిగిస్తుంది. పేద ప్రజలు కూడా సైకిల్‌తో ప్రాథమిక రవాణాను పొందుతారు.

**ప్రపంచ సైకిల్ దినోత్సవ చరిత్ర**


ఫిబ్రవరి 2015లో, ది మూవ్‌మెంట్ బిగన్ లెస్జెక్ సిబిల్స్కి, సోషియాలజీ ప్రొఫెసర్, సైక్లింగ్, ఫిజికల్ ఎడ్యుకేషన్ కార్యకర్త, ప్రపంచ బ్యాంకు కోసం 'సైక్లింగ్ ఈజ్ ఎవ్రీవన్స్ బిజినెస్' అనే బ్లాగ్ పోస్ట్ రాశారు. ఫిబ్రవరి 2016లో, ప్రపంచ సైకిల్ దినోత్సవం ఊపును పొందింది. ప్రొఫెసర్ సిబిల్స్కి 'సైకిల్ కోసం ప్రపంచ దినోత్సవం ఎందుకు లేదు?' అనే శీర్షికతో ప్రపంచ బ్యాంకు కోసం మరొక బ్లాగ్ పోస్ట్‌ను ప్రచురించారు. మార్చి 2016లో, సిబిల్స్కి సైంటిస్ట్స్ ఫర్ సైక్లింగ్‌లో కనిపించాడు సిబిల్స్కి తైవాన్‌లోని తైపీలో జరిగిన సైంటిస్ట్స్ ఫర్ సైక్లింగ్ కొలోక్వియంలో మాట్లాడాడు. ప్రపంచ సైకిల్ దినోత్సవం కోసం వాదించాడు. ఏప్రిల్ 12, 2018న, ఆమోద ముద్ర వేయబడిరది. ఐక్యరాజ్యసమితి జూన్ 3ని ప్రపంచ సైకిల్ దినోత్సవంగా అధికారికంగా ప్రకటించింది.

ప్రపంచవ్యాప్తంగా వేలాది మంది వ్యక్తులు సైకిళ్లను తమ ప్రాథమిక రవాణా మార్గంగా ఉపయోగిస్తున్నారు, తద్వారా వారు తమ రోజువారీ దినచర్యలలో భాగంగా ఆరోగ్యకరమైన శారీరక శ్రమను పొందుతారని నిర్ధారిస్తారు. ప్రపంచ సైకిల్ దినోత్సవం అనేది చరిత్రలోని గొప్ప ఆవిష్కరణలలో ఒకదానికి ఒక ప్రత్యేకమైన జ్ఞాపకం.

**ప్రాముఖ్యత**

ప్రపంచ సైకిల్ దినోత్సవం సైక్లింగ్ ప్రయోజనాలను గుర్తుచేస్తుంది. ఇది కండరాల బలాన్ని మెరుగుపరచడం , శరీర కొవ్వును తగ్గించడం మాత్రమే కాకుండా, ఆరోగ్యకరమైన గుండెను నిర్వహించడంలో కూడా సహాయపడుతుంది. శారీరక ప్రయోజనాలు చాలా ఉన్నాయి. సైకిళ్ళు తక్కువ ఖర్చుతో కూడిన మరియు పర్యావరణ ప్రయోజనకరమైన రవాణా సాధనం. అధిక కాలుష్యం ఉన్న కాలంలో, సైకిల్ తొక్కడం వంటి ప్రాథమికమైనది కూడా భవిష్యత్ తరాలకు పర్యావరణాన్ని పరిరక్షించడంలో సహాయపడుతుంది. దీని ప్రాప్యత మరియు వాడుకలో సౌలభ్యం మధ్యతరగతి మరియు దిగువ తరగతులలో దీనిని ఒక ప్రసిద్ధ రవాణా మార్గంగా చేస్తాయి, వారికి స్వయంప్రతిపత్తి రవాణా విధానాన్ని అందిస్తాయి.

## మనుషుల్ని నమ్మకండి..




పక్షుల్లారా
జంతువులారా
సున్నిత మనస్కులైన మీరు

మనుషులను
అర్థం చేసుకోవడానికి
ప్రయత్నించి
సమయాన్ని
వృధా చేసుకోకండి

వాళ్ళుజి
విచిత్రమైన వాళ్ళు
అని
చెప్పడానికి
ఏ ఎల్లలూ సరిపోవు
అంతటి ఘనులు వారు

మర్యాదను ఆశించి
అది లభించకుంటే
ఇతరుల మర్యాదను
నులిమేస్తారు

ప్రేమను ప్రేమతోనే
దాడి చేసే అరివీర భయంకరులు
ఏ మేరకు నమ్మాలో తెలీదు

చాలా సునాయాసంగా
నిర్లక్ష్యం చేసేస్తారు
ఎలాంటి వారినైనా
అదేదో హక్కు అన్నట్లు
ఎంతటి మనసునైనా
తుంచేస్తారు

అన్వేషణకు
బయలుదేరి
తీరా అదేంటో తెలీక
దొరికిందానినీ
దక్కించుకోవడం తెలీని
విధ్వార జీవులే
ఈ మనుషులు

ఒకప్పుడు నచ్చిందే
మరి కొంత కాలానికి
నచ్చలేదని పక్కకు తప్పుకోక
అప్పటి వరకూ నచ్చిందీ
చెత్తంటూ
తీసి పారేస్తారు
నోటికొచ్చినట్లల్లాజి
మాటలు రువ్వుతారు


నమ్మకద్రోహం
చేయడానికి
ఏ మాత్రం
ముందు వెనుకకు
ఆలోచించరు

అందుకే అంటున్నా
మనుషులను
అర్థం చేసుకోవడానికి
ప్రయత్నించి
మీ మీ అమూల్య సమయాన్ని
వృధా చేసుకోకండి
మీరు కలిసిమెలిసి ఉండండి
ఆనందంగా గడపండి

– యామిజాల జగదీశ్

# దారిదోపిడి తప్పించుకున్న వైనం

## కథకాని వాస్తవ ఘటన




1990 దశకంలో అనుకుంటా.. కరెక్ట్ గా ఏ సంవత్సరమో గుర్తులేదు. కాని ఇది నా జీవితంలో నాకళ్లారా చూసి,కొద్దిలో చావునుంచి వెంట్రుకవాసిలో తప్పించుకున్న వాస్తవ సంఘటన.నేను హైదరాబాద్ నుంచి బస్సులో విజయవాడ వస్తున్నాను.భార్య,పిల్లలను సెలవులకు మా అత్తగారు ఇంటివద్ద కూకట్ పల్లి జేఎన్టీయూ సమీపంలోని హెచ్ఎంటీ హిల్స్ వద్ద వదిలి ఉదయం పత్రికలో పనిచేస్తున్న నేను బయలుదేరాను.మళ్లీ వాళ్లు ఒంటరిగా వస్తారని మా ఆవిడ బంగారం సంచిలోచుట్టి జేబులోపెట్టుకుని బయలుదేరా.ఆ రోజుల్లో హైదరాబాద్–విజయవాడ మధ్య తరచూ దారిదోపిడి జరిగేది.అందుకు బస్సులు నాలుగైదు కలసి వెళ్లేవి.ఎక్కువగా ప్రైవేట్ బస్సులు ఉండేవి. నేను ఎక్కిన బస్సు చౌటప్పల్ సమీపానికి చేరుకుంది.అప్పట్లో రోడ్డుపైనే తుప్పలు ఎక్కువగా ఉన్నాయి. అకస్మాత్తుగా పెద్దపెద్ద కర్ర లు పట్టుకుని కొంతమంది బస్సుమీద రాళ్లు విసిరారు.దాంతో బస్సు ముందు అద్దాలు బద్దలైనాయి. డ్రైవర్ బస్సు ను స్లో చేసాడు.వెంటనే దొంగలు అని అరచి సీట్ల మధ్యలో కూర్చున్నాడు.ప్రయాణికులు కూడా సీట్ల మధ్య ఖాళీలోకి చేరారు.డోర్ పక్కన కూర్చున్న నేను కూడా మధ్యలోకి చేరా. దుండగులు బస్సు తలుపు వద్దకు చేరారు.ఇక తలుపు బద్దలుకొట్టి లోనికి రావడమే తరువాయి.డ్రైవర్ బస్సు ఇంజన్ ఆన్ లోనే ఉంచాడు. ఇక మా పని అయిపోయింది,నాజేబులో బంగారం పోయింది అనుకున్నాను.అప్పట్లో ఆరేడు సవర్లు ఉంటుంది.సుమారు రూ.20 వేలు ఉండవచ్చని అంచనా. ఇంతలో అద్భుతం జరిగింది. వెనుక నుంచి వస్తున్న కారు అకస్మాత్తుగా దారి దోపిడి దొంగలను చూసి ఆగకుండా స్పీడ్ పెంచాడు. ఒక్కసారిగా బస్సు ఎడమవైపు నుంచి స్పీడుగా ముందుకుపోనిచ్చాడు. వచ మా బస్సు డోర్ వద్దకు చేరుకున్న దొంగలు కారు స్పీడ్ చూసి భయపడి వెనక్కి కొన్ని అడుగులు వేసారు.దాంతో కారు ముందుకు దూసుకుపోయింది. వెంటనే అప్రమత్తం అయిన మా బస్సు డ్రైవర్ ఒక్కసారిగా సీటులోకి వెళ్లి ఇంజన్ ఆన్ లో ఉండడంతో బస్సును కారు వెనకాల దూకించాడు.ఇదంతా క్షణాల్లో సంభవించింది.మా బస్సు ఆగకుండా చౌటప్పల్ వరకూ వచ్చింది.అక్కడ ఒక బస్సు ఆగి ఉంది.ఆ బస్సు అప్పటికే దోపిడికి గురైంది.దోపిడి చేయడమే కాక నలుగురు ప్రయాణికులను తీవ్రంగా కొట్టారు.మిగిలిన వారు భయపడి సొమ్ములు ఇచ్చారుట. వారి సూట్ కేస్ లను పగులగొట్టి విలువైన వస్తువులను దోచుకున్నారు ఆ బస్సులోని ప్రయాణికులు తెలిపారు.కొద్దిలో మా బస్సుడ్రైవర్ చాకచక్యంతో దారి దోపిడీ నుంచి తప్పించడం మా అదృష్టం. ఆ తరువాత పోలీసులు వచ్చారు.షరామామూలే. ఆ సంఘటన హైదరాబాద్–విజయవాడ రహదారిలో వెళుతున్నప్పుడల్లా గుర్తుకు వస్తుంది. ఆ భయంకర సంఘటన తలుచుకున్నప్పుడల్లా ఒళ్లు గగుర్పాటు కలుగుతుంది.అప్పటి నుంచి పోలీసుపెట్రోలింగ్ ప్రారంభమవడం అయింది.దాంతో పాటు బస్సులు అన్నీ కలసి వెళ్లేవి.

యం.వి.రామారావు, 8084129668

# నేటి వైద్యులకు మార్గదర్శకులు విలియం హార్వే

**వి**లియం హార్వే ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన వైద్యశాస్త్రవేత్త. గుండె పనిచేసే తీరును,శరీరంలో రక్తప్రసారం జరిగే పద్ధతిని చాలా సంవత్సరాల క్రితమే వివరించి నేటి వైద్యులకు మార్గదర్శకులైనారు విలియం హార్వే .ఈనాడు హృదయం గురించి అందరికి తెలుసు.రక్త ప్రసరణ వ్యవస్థ మొత్తం ఎలా నడుస్తుందో చెప్పగలుగుతున్నారు. అదే 16 వ శతాబ్దం నాడైతే గుండె గురించి తెలుసుకునేందుకు దేవుని ఒక్కనికే సామర్థ్యం ఉందని విశ్వసించేవారు.అలాంటి నమ్మకాలు ఉన్న వ్యవస్థలోంచి ఉదయించి మనిషి గుండెకు సంబంధించిన పూర్తి వివరాలను మిగతా జంతువుల గుండెతో పోల్చిచూపి శాస్త్రబద్ధంగా అందచేసిన ఘనత విలియం హార్వే కె దక్కుతుంది.ఆధునిక శరీర ధర్మ శాస్త్రం -ఫిజియాలజీకి పితామహునిగా పిలిచే విలియం హార్వే 1578 ఏప్రిల్ 1 న ఇంగ్లాండ్ లో ఫోక్ స్టోన్ లో సంపన్న మైన పట్టణ మేయర్ కు పదిమంది సంతానంలో ఒకడిగా జన్మించారు.పదిహేనవ ఏట కేంబ్రిడ్జి లోని సైన్స్ కాలేజ్ లో చేరి 1602 లో వైద్యశాస్త్ర పట్టాపుచ్చుకున్న హార్వే ఆనాటి ఇంగ్లాండ్ రాజు



మొదటి చార్లెస్ ఆస్థాన వైద్యులైయ్యారు. ఆనాటి కి రక్తప్రసారం గురించి వాడుకలో ఉన్న అభిప్రాయాలు వీరికి రుచించలేదు.ఆనాటి అభిప్రాయం-గుండె నుండి బయలుదేరిన రక్తం,రక్తనాళాల్లో అటూఇటూ ప్రవహించి హరించుకుపోతుంది.,గుండెకు చేరాడు.కానీ 1615 లో రాయల్ కాలేజ్ ఆఫ్ ఫిజిషి యన్స్ లో ఉపాధ్యాయులైన తర్వాత ఆ విషయం నిగ్గుతేల్చాలని హార్వే భావించారు. జంతువుల రక్తప్రసారం పరిశీలించి నాది కొట్టుకోవడమంటే గుండె కొట్టుకోవటమేనని తెలుసుకున్నారు. ఆ తరువాత మనుషులు మృతదేహాలను పరిశీలించి– గుండె ఒక పంపులాగా పనిచేస్తుందని తెలుసుకున్నారు.మనిషి గుండె నిమిషానికి ఎన్నిసార్లు కొట్టుకుంటుందో, ఎంత రక్తాన్ని పంపు చేస్తుందో కూడా చెప్పగలిగారు.1628 లో ఏన్ అనటామికల్ ఎక్స్ రసైజ్ ఆన్ ది మోషన్ ఆఫ్ ది హార్ట్ అండ్ బ్లడ్ ఇన్ లివింగ్ థింక్స్ అని రక్తప్రసారం మీద,1651 లో ఎక్స రసైజస్ ఆన్ ది జెనరేషన్ ఆఫ్ ఆనిమాల్స్ అని పిండాభివృద్ధి మీద పుస్తకాలు ప్రచురించారు.1657 జూన్ 23 న వీరు మరణించారు.వీరి పరిశోధన ఫలితాలే నేటికి వైద్యరంగం ఉపయోగించుకుంటోంది.

జె.వి.ప్రమోద్ కుమార్,
పైడిమెట్ట,9490833108.

# మరుగున పడుతున్న కొన్ని తెలుగు సామెతలు

196. పుణ్యం కొద్దీ పురుషుడు, దానం కొద్దీ బిడ్డలు
197. పువ్వు పుట్టగానే పరిమళించినట్లు
198. రాజు గారి దివాణంలో చాకలోడి పెత్తనము
199. రామాయణంలో పిడకల వేట
200. రామాయణం అంతా విని రాముడికి సీత యేమౌతుంది అని అడిగినట్టు
201. రామేశ్వరం వెళ్ళినా శనేశ్వరం వదలనట్లు
202. రెడ్డి వచ్చే మొదలెట్టు అన్నట్టు
203. రొట్టె విరిగి నేతిలో పడ్డట్లు
204. రౌతు కొద్దీ గుర్రము
205. ఋణ శేషం శత్రు శేషం ఉంచరాదు
206. చంకలో పిల్లవాడిని ఉంచుకుని ఊరంతా వెతికినట్టు
207. సంతోషమే సగం బలం
208. సిగ్గు విడిస్తే శ్రీరంగమే
209. శివుని ఆజ్ఞ లేక చీమైనా కుట్టదు.

# విశాఖ ఘాట్ రోడ్లో చెట్ల కొమ్మలను తొలగించాలి



**అనంతగిరి, (విశాఖ సమాచారమ్):-** విశాఖ ఘాట్ రోడ్లో జంగల్ కటింగ్ చెయ్యాలి వాహన సోదకులు ఆవేదన అనంతగిరి న్యూస్ విశాఖ సమాచారమ్ విశాఖ అరకు గాట్ రోడ్లో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి అందుకు కారణం గాట్ రోడ్డు ఇరు ప్రక్కల తుప్పలు పెదపెద్ద వృక్షశాలు పెరిగిపోవడంతో ఎదురుగా వస్తున్నావా వాహనాలు కనబడకపోవడం తో ఎదురు ఎదురు వాహనాలు తరుసుపడి డికొంటున్నాయి దింతో వాహనంలో ఉన్న ప్రయాణికులకు డ్రైవర్ లకు గాయాలు పలై ఆసుపత్రులాపాలుతున్నారు అన్ని వాహన దారులు డ్రైవర్లు గాట్ రోడ్లో జంగల్ కటింగ్ చెయ్యాలని, బి శాఖ అధికారులకు కోరుతున్నారు గతా పది ఎలా నుండి గాట్ రోడ్లో జంగిల్ కటింగ్ చేయుకపోవడం ఎదురుగా వస్తున్న వాహనాలు కనబడకపోవడం డ్రైవర్ లకు తల నొప్పిగా మారిందాన్ని వాహన డ్రైవర్లు వాపోతున్నారు ఇప్పటియికైనా సంబంధింతశాఖ అధికారులు స్పందించి జంగల్ కటింగ్ చేపించి ప్రమాదాలు జారకుండా చూడాలని వాహన సోదకులు డ్రైవర్లు కోరుకుంటున్నారు.

# రేషన్ డిపో ప్రారంభించిన మాజీ ఎంపీటీసీ



**పరవాడ, (విశాఖ సమాచారమ్):-** పరవాడ మండలం వెన్నెల పాలెం గ్రామం లో రేషన్ డిపోని తెలుగుదేశం పార్టీ నాయకులు , మాజీ ఎంపీటీసీ పైల రథాల సన్యాసిరావు, వీఆర్వో కమల, గ్రామ కమిటీ అధ్యక్షుడు బోజంకి అప్పలనాయుడు, అభి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బండారు వీరు నాయుడు, వెన్నెల గిరి, కాంద్రేగుల శ్రీను, వరలక్ష్మి, గొంప మారినాయుడు, వాసిరెడ్డి ఈశ్వరరావు,,పైల ప్రసాద్, పైల రమణ, రొంగిలి సత్తిబాబు పైల సన్యాసిరావు( చిన్న ) పెదపాటి మహేష్, బండారు సన్యాసినాయుడు బండారు మోహన్ రావు , పైల కనకరాజు, పెదపాటి మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ అనంతగిరి మండల ప్రధాన కార్యదర్శి మరియు ఉపాధ్యక్షుడిగా నియమితులైన

# మజ్జి భీమరాజు,పాండోయ్ జగన్ లు





**అనంతగిరి, (విశాఖ సమాచారమ్):-** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధిష్టానం ఆదేశాల మేరకు మండల కమిటీల భాగంగా అరకు వ్యాలీ నియోజకవర్గం ఇంచార్జ్ సివేరీ.దోన్నుదొర ఆధ్వర్యంలో ఆదివారం నాడు వీరిద్దరిని నియమిస్తున్నట్లు అనంతగిరి మండల పార్టీ అధ్యక్షులు సోవేరి సుబ్బారావు పత్రిక విలేకరులకు తెలిపారు. మండలంలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయడానికి మజ్జి భీమరాజు,పొండోయ్ జగన్ లు గతంలో పార్టీ బలహీనంలో ఉన్నప్పుడు పార్టీని బలపరుస్తూ అహెూ రాత్రులు కష్టపడి పార్టీ పూర్వవైభవాన్ని కి మరింత కృషి చేయాలని పార్టీ అధ్యక్షులు అన్నారు.

# వైభవంగా శ్రీ వల్లి దేవసేనా సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణోత్సవం




బహుభాషా కోవిదులు బ్రహ్మశ్రీ వేదాల సుబ్రహ్మణ్య శాస్త్రి సంస్థాన్ ప్రొఫైల్ ను ఆవిష్కరించి,...

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** శ్రీ శరవణ భవ సంస్థాన్ విశాఖపట్నం ఆధ్వర్యంలో శ్రీ వల్లి దేవసేనా సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణోత్సవం వైభవంగా జరిగింది. ద్వారకా నగర్ కంచి శంకరమఠంలో ఆదివారం జరిగిన ఈ వేడుకకు భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని జయప్రదం చేశారు. తొలుత గణపతి పూజ పుణ్యాహవచనంతో ప్రారంభించి మండపారాధన గావించి కళ్యాణమూర్తులకు స్నపన తిరుమంజనం (అలంకారం) కళ్యాణం జరిపించి పూర్ణాహుతితో కార్యక్రమాన్ని ముగించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

ఈ సందర్భంగా శరవణభవ సంస్థాన్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ ఈ ఉత్సవానికి కంచి శంకరమఠం వారు అందించిన సహాయ సహకారాలకు కృతజ్ఞతలు తెలియజేశారు. సుబ్రహ్మణ్యేశ్వర స్వామి అనుగ్రహం ఈ కళ్యాణాల ద్వారా అపమృతు దోషాలను పోగొట్టి జీవితంలో యువతకు మంచి నడవడికను ఆరోగ్యాన్ని ప్రసాదించాలని వేడుకున్నారు. ధర్మసంస్థాపన కేవలం సుబ్రహ్మణ్య ఆరాధన వల్ల పునరావృత్తం అవుతుందని బలంగా ఆయన విశ్వాసాన్ని తెలిపారు. అతిథులు మాట్లాడుతూ శరవణ భవ సంస్థ అతి తక్కువ వ్యవధిలో 85 కళ్యాణ మహోత్సవాలను విశాఖపట్నం, హైదరాబాద్ లో లోక కళ్యాణార్థం జరిపించడం అభినందనీయమన్నారు. లోక కళ్యాణార్థం చేసేటటువంటి ఈ కార్యక్రమాల్లో హైందవ సంస్కృతి నిలబడేందుకు ఈ సంస్థ చేస్తున్న కృషిని కొనియాడారు. విశాఖపట్నంలో శరవణ భవ సంస్థాన్ వ్యవస్థ స్థాపించినందుకు డాక్టర్ శ్రీకాంత్ కి కృతజ్ఞతలు... ఆశీర్వచనాలను తెలియజేశారు. సామాన్యుడికి చేరువుగా కళ్యాణ మహోత్సవాలను నిర్వర్తించడం లోకకళ్యాణార్థం ధర్మ సంరక్షణార్థం ఈ కార్యక్రమాలను మరెన్నో చేయాలని వారి సత్సంకల్పాలను... అభిప్రాయాలను తెలియజేశారు.

అంతకుముందు ఆంధ్ర విశ్వవిద్యాలయం విశ్రాంత తెలుగు భాషా విభాగాధిపతి, బహుభాషా కోవిదులు బ్రహ్మశ్రీ వేదాల సుబ్రహ్మణ్య శాస్త్రి సంస్థాన్ ప్రొఫైల్ ను ఆవిష్కరించి, భక్తులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ రవి రాజు, శంకరమఠం కార్యదర్శి అచ్యుత రామయ్య, ముఖ్య అతిథులుగా గైనకాలజిస్ట్ డాక్టర్ విద్యాసుధ పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# ప్రతి రంగు వెనుక ఓ కల.. 'గణిరాజు' కథ ఒక స్ఫూర్తిదాయకం

## ఏషియన్ పెయింట్స్ 'కామ్యాబీ కే రంగ్' సీజన్ ఆరులో ఈ విజయగాథ




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** ప్రతి రంగు వెనుక ఒక కల ఉంది, ప్రతి కల వెనుక ఒక కథ ఉంది. ఆ కథ వెనుక శ్రమ, త్యాగం, విశ్వాసం ఉన్నాయి. గోడలపై రంగులు వేసే ఆ చేతులు తమ జీవితాన్ని రంగుల మయంగా మలిచాయి. కష్టాన్ని నమ్మిన చేతులకు, ప్రతిభను నమ్మిన మనసుకు విజయం సునాయాసం అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. ఏషియన్ పెయింట్స్ 'కామ్యాబీ కే రంగ్' లో విశాఖపట్నానికి చెందిన గణిరాజు సిరిపురం ప్రయాణం ఎంతో మందికి స్ఫూర్తిదాయకం. 'ఏషియన్ పెయింట్స్ బ్యూటిఫుల్ హెూమ్స్ అకాడమీ' ద్వారా పాఠాలు నేర్చుకొని తమ జీవితాలను మార్చుకున్న కాంట్రాక్టర్ల స్ఫూర్తిదాయక కథలు ఎన్నో ఎన్నెన్నో.. ఇప్పటివరకు ఢిల్లీకి చెందిన జునైద్ కాజ్మీ, గుజరాత్‌లోని మధపార్‌కు చెందిన అమృత్ బెన్, వారణాసి నుంచి బంటి బింద్ కథలు మనం చూశాం. ఆ మార్గంలోనే విశాఖపట్నానికి చెందిన గణిరాజు సిరిపురం కథను 'కామ్యాబీ కే రంగ్' సీజన్ 6లో ప్రస్తుతించారు.

ప్రతి కథ ప్రత్యేకమైనదే. అయినా, ఈ కథలన్నిటి కలిపే ఉమ్మడి లక్ష్యం ఒకటి ఉంది, అదే వృద్ధికి తపన, కలలు కనే ధైర్యం, శ్రమ, సంకల్పం. ఈ కథలు సాహసగాథలు మాత్రమే కాక, ప్రతి ఇంటి వెనుక ఉన్న శ్రమ, శిక్షణ, ఆశయాలను కూడా ప్రతిబింబిస్తున్నాయి. ఏషియన్ పెయింట్స్ ప్లాట్‌ఫాం ద్వారా లక్షల మందికి ప్రేరణ ఇస్తుంది. వారిలో ఒకరు విశాఖపట్నంకు చెందిన గణిరాజు సిరిపురం. కష్టం, పట్టుదలతో తన జీవితాన్ని విజయగాథగా మార్చుకున్న మనిషి ఆయన. చిన్నప్పటి నుంచి గణిరాజుకు చదువుపై మక్కువ ఎక్కువ. కానీ కుటుంబాన్ని పోషించడానికి బాధపడుతున్న తండ్రిని చూసి తన కలలను పక్కన పెట్టి కుటుంబాన్ని ఆదుకోవడానికే ప్రాధాన్యం ఇచ్చారు. ఎలాంటి పనైనా చేసే గణిరాజు తన ఆశలను గుండెల్లో దాచుకున్నారు. పెయింటింగ్ పనిలో పడ్డారు. ప్రతి బ్రష్‌స్ట్రోక్‌తో తనను తాను తిరిగి కనుగొనడం మొదలుపెట్టారు. గోడలకు మాత్రమే కాదు, తన జీవితానికీ రంగులు నింపడం ప్రారంభించాడు.

కష్టమర్ల ఆశలు పెరిగే కొద్దీ తనను తాను మెరుగుపరచుకోవాలన్న ఆలోచనలో పడ్డాడు. ఆ సమయంలో ఏషియన్ పెయింట్స్ బ్యూటిఫుల్ హెూమ్స్ అకాడమీ తనకు ఒక వరంలా కనిపించింది.

# మినీ మాల్స్ గా రేషన్ షాపులు

## సరసమైన ధరలకు సరుకులు : శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ బ్యూరో):-** భవిష్యత్తులో రేషన్ షాపులను మినీ షాపింగ్ మాల్స్ గా మార్పు చేయుటకు ప్రభుత్వం ఆలోచన చేస్తున్నట్టు శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ తెలిపారు.రేషన్ షాపుల ద్వారా నిత్యావసర సరుకులు పంపిణీ పథకాన్ని శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకం పునః ప్రారంభ కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉదయం స్థానిక 84 వ వార్డు కోట్ని వీధి 15 నెంబర్ చౌక ధరల దుకాణంలో లబ్ధిదారులకు సరుకులు అందజేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ వాహనాల ద్వారా ఇంటికి సరుకులు పంపిణీ సక్రమంగా అమలుకాని కారణంగా ప్రజల సౌకర్యార్థం రేషన్ షాపులు ద్వారా సరుకులు పంపిణీ పథకాన్ని ప్రభుత్వ మరల ప్రవేశపెట్టినట్లు తెలిపారు..రేషన్ షాపులను క్రమబద్ధీకరించడం జరుగుతుందని, లబ్ధిదారులకు కొత్త కార్డులు జారీ, మార్పులు చేర్పులకు అవకాశం కల్పించడం జరిగిందని, సచివాలయాల ద్వారా ఈ సేవలు పొందవచ్చునని తెలిపారు. త్వరలోనే లబ్ధిదారులకు స్మార్ట్ కార్డు పంపిణీ చేయడం జరుగుతుందని, పారదర్శక లావాదేవీల కొరకు డిజిటల్ పేమెంట్ విధానం కూడా అమలు చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై సత్యనారాయణ రావు, రెవెన్యూ డివిజన్ అధికారి షేక్ అయిషా, జిల్లా సరఫరా అధికారి కె ఎల్ ఎన్ మూర్తి, లీగల్ మెట్రాలజీ అసిస్టెంట్ కంట్రోలర్ ఎస్ఎం రాధాకృష్ణ, విజిలెన్స్ కమిటీ సభ్యులు కాంద్రేగుల వెంకటరమణ, తాసిల్దార్ బి.విజయ్ కుమార్, ఇతర అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# తానంలో రేషన్ డిపో ప్రారంభించిన పంచకర్ల ప్రసాద్



**పరవాడ, (విశాఖ సమాచారమ్):-** అనకాపల్లి జిల్లా పరవాడ మండలం తానాం గ్రామంలో రేషన్ డిపో ను ముఖ్య అతిథులుగా పాల్గొన్న పరవాడ మండలం జనసేన పార్టీ ఇంచార్జ్ పంచకర్ల ప్రసాద్, మాజీ జడ్పిటిసి పైలా జగన్నాధరావు , సర్పంచ్ కన్నూరు దేవి , అనకాపల్లి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కన్నూరు వెంకటరమణ, తానాం ఎంపీటీసీ రొంగల సునీత ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పరవాడ మండలం జనసేన పార్టీ అధ్యక్షులు బొద్ధపు శ్రీనివాస్ , రావాడ గ్రామ సర్పంచ్ మోటూరు సన్యాసినాయుడు , జనసేన పార్టీ నాయకులు బుగిడి రామ్ గోవింద్, వార్డ్ మెంబర్స్, పైల లలిత, గురుపూటి రాజ సన్యాసి నాయుడు, రొంగల రమ్య తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డి ఎం ఎల్ నాయుడు , గొరుపూటి సింహాచలం నాయుడు , పైల యువసేన సభ్యులు, కన్నూరు యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా హబ్‌గా 'విశాఖ'

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** విశాఖక్రీడలు, విశాఖ నగరం క్రీడాహబ్‌గా రూపుదిద్దుకుంటుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పి.గణబాబు అన్నారు. నగరంలోని కాకతీయ ఫంక్షన్ హాల్లో 'ద' జిల్లా ఒలింపిక్ సంఘం సర్వసభ్య సమావేశం జరిగింది. ముఖఅతిథిగా పాల్గొన్న గణబాబు మాట్లాడుతూ విశాఖలో ఇప్పటికే పలు జాతీయ, అంతర్జాతీయ టోర్నీలు జరిగాయని, భవిష్యత్తులో మరిన్ని టోర్నీలు జరుగుతాయన్నారు. మంత్రి లోకేశ్ ఆదేశాలతో పాఠశాల స్థాయి నుంచే బాలల క్రీడలకు ప్రోత్సాహం అందిస్తున్నామన్నారు. 21న నిర్వహించే యోగా వేడుకల్లో జిల్లాలోని అన్ని క్రీడా సంఘాలు పాల్గొంటాయన్నారు. ఎలమంచిలి ఎమ్మెల్యే, పూర్వ హ్యాండ్‌బాల్ జాతీయ క్రీడాకారుడు సుందరపు విజయకుమార్ మాట్లాడుతూ క్రీడాకారుల ఇబ్బందుల్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.

# ప్రాణాయామం, ధ్యానం చెయ్యడం వల్ల ప్రయాణాల్లో వచ్చే మానసిక ఒత్తిడిని తగ్గించవచ్చు

## జిల్లా రవాణా శాఖ అధికారి జి. మనోహర్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ బ్యూరో):-** రోజు ప్రాణాయామం, ధ్యానం చెయ్యడం వల్ల ప్రయాణాల్లో వచ్చే మానసిక ఒత్తిడిని తగ్గించవచ్చు ప్రతి ఒక్కరూ డ్రైవర్ విధిగా రోజు యోగ సాధన చేసినట్లయితే డ్రైవర్లు రోగాలు బారిన పడకుండా ప్రశాంతంగా జీవిస్తారని జిల్లా రవాణా శాఖ అధికారి జి. మనోహర్ అన్నారు. యోగాంధ్ర - 2025 కార్యక్రమంలో భాగంగా సోమవారం అనకాపల్లి పట్టణం రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియంలో జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో ఉదయం ఏడు గంటలకు జిల్లా రవాణా శాఖ సిబ్బంది, ఆటో, టాక్సీ డ్రైవర్ల తో యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యోగ గురువులు మంగియ్య, బి.అప్పారావు, ఈ కార్యక్రమాన్ని నడిపిస్తూ యోగాలోని ఆసనాలు బ్రీతింగ్ టెక్నిక్స్ అన్నీ కూడా చేసి చూపించి అందరితో చేయించడం జరిగింది. రాబోయే జూన్ 21 వ తారీఖున విశాఖపట్నంలో జరగబోయే అంతర్జాతీయ యోగా దినోత్సవం కి అందరూ సమాయత్తం కావాలని ప్రతి ఒక్కరితో యోగా యాప్ లో రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాలని సూచించడం జరిగింది,ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు ప్రకాష్ రావు, రాజన్న, వెంకట రావు, పరిపాలన అధికారి బాల జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# విద్య, ఉద్యోగ పరీక్షల ప్రత్యేకం!

# డీఎస్సీ కరెంట్ ఎఫైర్స్

**19 మే**

**భారత్-మాల్దీవుల ఒప్పందం**

భారత గ్రాంట్ సహాయం కింద మాల్దీవులలో 13 నూతన ప్రాజెక్టుల అమలుకు సంబంధించిన అవగాహన ఒప్పందాలపై రెండు దేశాలు తాజాగా సంతకాలు చేశాయి. మాల్దీవుల్లో భారత హైకమిషనర్ జి.బాలసుబ్రమణియన్, మాల్దీవుల విదేశాంగ మంత్రి అబ్దుల్లా ఖలీల్, ఆ దేశ రవాణా, పౌర విమానయాన మంత్రి మొహమ్మద్ అమీన్ ఈ ఒప్పందాలపై సంతకం చేశారు.

భారత గ్రాంట్ సహాయ పథకం ద్వారా హై ఇంపాక్ట్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్(హెచ్ఐసీడీపీ) మూడో దశ కింద అమలు చేయాల్సిన ఈ 13 ప్రాజెక్టులకు సంబంధించి సుమారు రూ.55 కోట్లను వెచ్చించనున్నారు. మాల్దీవులలో ఫెర్రీ సేవలను మెరుగుపరచడం, ప్రజా రవాణాను విస్తరించడం, కమ్యూనిటీ జీవనోపాధిని పెంపొందించడమే ఈ ప్రాజెక్టుల లక్ష్యం.

**14 మే**

**కెనడా విదేశాంగ మంత్రిగా అనితా ఆనంద్**

**భగవద్గీత సాక్షిగా ప్రమాణ స్వీకారం**

భారత్ మూలాలు ఉన్న అనితా ఆనంద్, మణిందర్ సిద్ధూలకు కెనడా ప్రధాని మార్క్ కార్నీ తన మంత్రివర్గంలో కీలక పదవులు ఇచ్చారు. అనితకు విదేశాంగ శాఖ అప్పగించగా, సిద్ధూకి అంతర్జాతీయ వాణిజ్య మంత్రిత్వశాఖ కేటాయించారు. ఎన్నికల్లో లిబరల్ పార్టీ నెగ్గిన రెండు వారాల తర్వాత కార్నీ తన కొత్త మంత్రి మండలిని ప్రకటించారు. ఎన్నికలకు ముందే జస్టిన్ ట్రూడో స్థానంలో కార్నీ ప్రధాని బాధ్యతలు చేపట్టిన సంగతి తెలిసిందే. ఆ మంత్రివర్గాన్ని కార్నీ పునర్వ్యవస్థీకరించారు.

ఎన్నికలకు ముందు 58 ఏళ్ల అనిత.. రక్షణ, పరిశ్రమల శాఖతో పాటు పలు మంత్రిత్వశాఖలు నిర్వహించారు. గతంలో మెలోనీ జోలి విదేశాంగ శాఖ నిర్వహించగా.. ఇప్పుడు ఆమె స్థానంలో అనిత ఆ శాఖ బాధ్యతలు చేపట్టారు. ప్రమాణ స్వీకారం సమయంలో అనిత భగవద్గీతపై ప్రమాణం చేశారు. కార్నీ కొత్త మంత్రివర్గంలో 28 మందికి చోటు కల్పించారు. 10 మంది కార్యదర్శులను నియమించారు.

కార్యదర్శులంటే.. జూనియర్ మంత్రులు. భారత సంతతికి చెందిన రణదీప్ సింగ్ సరాయ్‌కు విదేశాంగ కార్యదర్శి హెూదా లభించింది. తమిళ, పంజాబీ మూలాలున్న అనితా ఆనంద్ కెనడాలోని నోవాస్కోషియాలోని కెంట్‌విలేలో జన్మించారు. తల్లి సరోజ్ దౌలత్‌రామ్. అనస్తీషియాలజిస్ట్.

ఆమెది పంజాబ్ కాగా, జనరల్ సర్జన్ అయిన తండ్రి సుందరం వివేక్ స్వస్థలం తమిళనాడు. ఈ దంపతుల ముగ్గురు పిల్లల్లో పెద్దమ్మాయి అనిత. ఈమెకు ఇద్దరు చెల్లెళ్లు గీత, సోనియా ఉన్నారు. కెనడాకు చెందిన న్యాయవాది, వ్యాపారవేత్త జాన్ నోల్టన్‌ను అనిత వివాహం చేసుకున్నారు. వీరికి నలుగురు పిల్లలు ఉన్నారు

**నీరజ్‌కు లెఫ్టినెంట్ కర్నల్ హెూదా**

స్టార్ జావెలిన్ త్రోయర్, ఒలింపిక్ ఛాంపియన్ నీరజ్ చోప్రాకు టెరిటోరియల్ ఆర్మీలో లెఫ్టినెంట్ కర్నల్‌గా గౌరవపూర్వక హెూదాను ప్రదానం చేశారు. ఈ మేరకు రక్షణ మంత్రిత్వ శాఖ సైనిక వ్యవహారాల విభాగం 2025, మే 14న నోటిఫికేషన్‌ను జారీ చేసింది. నీరజ్ ఇప్పటివరకు సైన్యంలో సుబేదార్ మేజర్‌గా ఉన్నాడు. 27 ఏళ్ల నీరజ్.. 2020 టోక్యో ఒలింపిక్స్ స్వర్ణం, 2024 పారిస్ ఒలింపిక్స్‌లో రజతం గెలుచుకున్నాడు. 2023 ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌లో పసిడి పతకం సాధించాడు.

రక్షణ మంత్రిత్వ శాఖ 2011లో భారత క్రికెటర్ మహేంద్ర సింగ్ ధోనికి లెఫ్టినెంట్ కర్నల్ హెూదాను ప్రదానం చేసింది.

**09 మే**

**రష్యా విజయోత్సవాలు**

**హాజరైన 27 దేశాల నేతలు**

రెండో ప్రపంచ యుద్ధంలో నాజీలను చిత్తుగా ఓడించి 80 ఏళు అయిన సందర్భంగా రష్యా మే 9న విజయోత్సవాలను ఘనంగా నిర్వహించింది. మాస్కోలోని రెడ్ స్క్వేర్‌లో భారీ సైనిక కవాతు జరిగింది. ప్రపంచ రాజకీయాల్లో తన ఆధిపత్యాన్ని చాటుకునేలా వివిధ రకాల ఆధునిక ఆయుధాలను ప్రదర్శించింది. చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, బ్రెజిల్ అధ్యక్షుడు లూయీ ఇనాసియో లులా డా సిల్వా సహా 27 దేశాల నేతలు అతిథులుగా హాజరయ్యారు.

భారత దేశ ప్రతినిధిగా కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి సంజయ్ సేత్ పాల్గొన్నారు. రెడ్‌స్క్వేర్‌లో నిర్వహించిన కవాతులో చైనా, ఈజిప్టు, మంగోలియా, మయన్మార్, వియత్నాం సహా 13 దేశాలకు చెందిన సైనిక దళాలు పాల్గొన్నాయి. కార్యక్రమంలో రష్యా అధ్యక్షుడు పుతిన్ మాట్లాడుతూ...ఉక్రెయిన్‌పై యుద్ధంలో పాల్గొంటున్న తమ దేశ సైనికుల ధైర్య సాహసాలను ప్రశంసించారు.

**తొలి ప్రార్థనా కార్యక్రమానికి అధ్యక్షత వహించిన నూతన పోప్**

ఉత్తర అమెరికా వాస్తవ్యుడైన తొలి పోప్‌గా ప్రత్యేకత చాటుకున్న నూతన పోప్ లియో-14(రాబర్ట్ ప్రివోస్ట్) వాటికన్ నగరంలోని సిస్టిన్ చాపెల్ చర్చిలో నిర్వహించిన సామూహిక ప్రార్థనా కార్యక్రమానికి మొదటిసారిగా అధ్యక్షత వహించారు. ఆయనను ఎన్నుకోవడానికి ప్రపంచం నలుమూలల నుంచి వచ్చిన మత గురువులైన కార్డినళ్లు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పోప్ కార్యక్రమంలో పాల్గొన్న కార్డినళ్లను ఆశీర్వదిస్తూ ప్రార్థనా వేదికను చేరుకున్నారు. క్రీస్తు పట్ల ఆనందంతో కూడుకున్న విశ్వాసానికి మనందరం సాక్షులుగా నిలవాలని పిలుపునిచ్చారు.

అమెరికాలోని షికాగోకు చెందిన రాబర్ట్ ప్రివోస్ట్ క్యాథలిక్కుల అత్యున్నత గురువైన పోప్‌గా ఎన్నికైన విషయం విదితమే. పోప్‌గా ఎన్నికైన నేపథ్యంలో ఆయన తన పేరును లియో-14గా మార్చుకున్నారు.

**06 మే**

**జర్మన్ సమాఖ్య ఎన్నికలు- 2025**

**జర్మనీ ఛాన్స్‌లర్‌గా ఫ్రెడరిక్ మెర్జ్**

జర్మనీ ఛాన్స్‌లర్‌గా మితవాద నేత ఫ్రెడరిక్ మెర్జ్ ఎన్నికయ్యారు. దేశ దిగువ సభ బుండెస్టాగ్‌లో మే 6న జరిగిన ఎన్నికలో తొలుత ఆయన ఓటమి పాలైనా తరువాత కొన్ని గంటలకే మళ్లీ జరిగిన ఓటింగులో విజయం సాధించారు. ఆనవాయితీ ప్రకారం జర్మనీ దేశాధ్యక్షుడు బుండెస్టాగ్‌లోని పార్లమెంటరీ పార్టీలన్నింటినీ సంప్రదించాక ఛాన్సలర్ పదవికి అభ్యర్థిని ప్రకటిస్తారు. ఇలా ప్రకటించిన అభ్యర్థి బుండెస్టాగ్‌లోని మొత్తం 630 మంది సభ్యులకుగాను 316 మంది మద్దతు పొందాలి.

ఈ ఎన్నిక రహస్య బ్యాలెట్ పద్ధతిలో జరుగుతుంది. ఈసారి అధ్యక్షుడు ఛాన్సలర్ అభ్యర్థిగా ప్రకటించిన ఫ్రెడరిక్ మెర్జ్ తొలుత 310 ఓట్లే పొందగలిగారు. రెండోసారి జరిగిన ఓటింగులో ఆయన 325 ఓట్లు పొందారు. మెర్జ్‌కు చెందిన కూటమిలో క్రిస్టియన్ డెమోక్రటిక్ యూనియన్, క్రిస్టియన్ సోషల్ యూనియన్ పార్టీలు ఉండగా ఈ కూటమికి సోషల్ డెమోక్రాట్లు మద్దతు ప్రకటించారు. ఈ మూడు పార్టీలకూ కలిపి సభలో మొత్తం 328 స్థానాలున్నాయి.

– డా.పి.వి.రామ్, ఎం.ఏ, బి.ఈడి, పి.హెచ్.డి

విశాఖ సమాచారమ్ 9553574250

2nd pages1.qxd 6/2/2025 8:42 PM Page 6



# గోదావరి జిల్లాల సమాచారమ్

## తూకంలో తేడాలొస్తే చర్యలు



**పాలకొల్లు, (విశాఖ సమాచారమ్):-** రేషన్ దుకాణాల వద్ద సరకులను డీలర్లు సేవాభావంతో అందజేయాలని కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు సూచించారు. తూకంలో తేడాలున్నా.. అక్రమాలు జరిగినట్లు ఫిర్యాదులు వచ్చినా వెంటనే సంబంధిత డీలర్‌పై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పాలకొల్లు మండలం భగ్గేశ్వరంలో రేషన్ దుకాణాన్ని ఆదివారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా నిమ్మల మాట్లాడుతూ పేద, మధ్య తరగతి కుటుంబాలకు సకాలంలో నిత్యావసర సరకులు అందేలా వెసులుబాటు తీసుకొచ్చామన్నారు. 65 ఏళ్లు దాటిన వృద్ధులు, దివ్యాంగులకు ఇంటి వద్దే డీలర్లు సరకులు అందజేస్తారని తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ అంగర రామమోహన్‌రావు, జడ్పీ ఛైర్‌పర్సన్ జి.పద్మశ్రీ, ఎంపీపీ చిట్టూరి కనకలక్ష్మి, జిల్లా సంయుక్త కలెక్టర్ రాహుల్‌కుమార్ రెడ్డి, నరసాపురం ఆర్డీవో దాసిరాజు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## బండి ఆగితే.. పండగే

**భీమవరం పట్టణం, (విశాఖ సమాచారమ్):-** తాడేపల్లిగూడెం అర్బన్, చెత్త సేకరణకు సొంతంగా ట్రాక్టర్లు, ఆటోలు సమకూర్చుకోవాలంటూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను పట్టణాల్లో అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. సొంత వాహనాలకు మరమ్మతులు చేయించకుండా మూలకు చేర్చి.. అద్దె ప్రాతిపదికన ట్రాక్టర్లు తీసుకుని చెత్త సేకరణకు వినియోగిస్తున్నారు. కొన్ని పట్టణాల్లో వీటికి నెలకు రూ.25 లక్షలకు పైగా చెల్లిస్తున్నాయి. అంటే ఒక నెలకు చెల్లించే అద్దె సొమ్ముతో మూడు కొత్త ట్రాక్టర్లు కొనుగోలు చేయొచ్చు. ఇంతటి కీలక అంశాన్ని విస్మరించి కేవలం అద్దె చెల్లింపులకు ఏటా రూ.కోట్లు వెచ్చిస్తున్నారంటే.. తెర వెనుక ముడుపుల మాయాజాలం ఏ స్థాయిలో సాగుతుందో అర్థం చేసుకోవచ్చు.

ఏమైపోయాయో..?.. జిల్లాలో పురపాలక సంఘాలకు 2007-2012 మధ్య 12వ ఆర్థిక సంఘం నిధులు 18.64 కోట్లు విడుదలయ్యాయి. వాటిని కేవలం పారిశుద్ధ్య నిర్వహణకు, చెత్త తరలింపు వాహనాలు, పరికరాల కొనుగోలుకు ఉపయోగించారు. అప్పట్లో కొనుగోలు చేసిన వాటికి తోడు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా అన్ని పట్టణాలకు నాలుగున్నరేళ్ల కిందట రూ.16 కోట్లు విలువైన వాహనాలు వచ్చాయి. దస్త్రాల్లో చూపుతున్న వాహనాలు 148 కాగా వాటిలో మరమ్మతులకు గురైనవి 38 ఉన్నట్లు తెలిసింది. అనధికారికంగా వీటి సంఖ్య రెట్టింపు ఉండొచ్చు. మరోపక్క మరమ్మతులకు ప్రతి పట్టణంలో ఏటా రూ.10 లక్షల నుంచి రూ.19 లక్షల బడ్జెట్ చూపుతున్నారు.

## మనస్తాపంతో వివాహిత, బంధువు ఆత్మహత్య

**వేమవరం (గుడ్లవల్లేరు), (విశాఖ సమాచారమ్):-** మనస్తాపానికి గురై ఓ వివాహిత, ఆమె సమీప బంధువు ఆత్మహత్యకు యత్నించి, ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గంటల వ్యవధిలోనే మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కృష్ణా జిల్లా పెడనకు చెందిన వివాహిత(24)కు ఏడేళ్ల కిందట ఏలూరు జిల్లా కైకలూరు మండలం వరాహపట్నానికి చెందిన బావ వరసైన వ్యక్తితో ప్రేమ వివాహమైంది. వారికి ఆరేళ్ల కుమారుడు, మూడేళ్ల కుమార్తె ఉన్నారు. పొక్లెయిన్ డ్రైవర్ అయిన అతడితో ఆమె కాపురం సజావుగానే సాగుతోంది. ఈ నేపథ్యంలో ఇంటి పక్కనే ఉండే మరిది వరసయ్యే బంధువు(24)తో వివాహిత సన్నిహితంగా ఉందంటూ స్థానికులు నిందలు వేయడంతో మనస్తాపం చెందిన ఆమె, బంధువు వేమవరం కొండలమ్మ ఆలయం వద్దకు వెళ్లి సమీపంలోని కౌతవరం పరిధిలోకి వచ్చే రైతు కొబ్బరిచెట్ల వద్ద పురుగు మందు తాగేశారు. వారిని వెదుకుతూ వచ్చిన బంధువులు ఇక్కడ ఉన్నట్లు తెలియడంతో 100కు సమాచారం ఇచ్చారు. ఇద్దరూ చెట్ల కింద అపస్మారక స్థితిలో పడిపోయి ఉన్నారన్న స్థానికుల సమాచారంతో పోలీసులు వారిని గుడ్లవల్లేరులోని ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్చి ప్రథమ చికిత్స అందించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం బంధువులు వివాహితను మచిలీపట్నం, యువకుడిని ఏలూరు ఆస్పత్రిలో చేర్చారు. చికిత్స పొందుతూ శనివారం రాత్రి యువకుడు మృతి చెందగా ఆదివారం ఉదయం వివాహిత ప్రాణం వదిలింది. బంధువుల ఫిర్యాదు మేరకు ఎస్సై సత్యనారాయణరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## పురుగు మందు తాగి వృద్ధుడు మృతి

**ఏలూరు, (విశాఖ సమాచారమ్):-** పెరవలి మండలం కాకపర్రుకు చెందిన సొంగా కాంతారావు(60) కొన్నాళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. జీవితంపై విరక్తి చెందిన ఆయన పురుగుమందు తాగారు. కుటుంబ సభ్యులు గమనించి స్థానికంగా ఓ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్య సేవల నిమిత్తం ఏలూరు సర్వజన ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ కాంతారావు మృతిచెందారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

**చెరువులో పడి వృద్ధురాలు..** ఏలూరు చెరువులో పడి వృద్ధురాలు మృతి చెందిన ఘటన గ్రామీణ మండలం గుడివాకలంకలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. గ్రామానికి చెందిన మోరు లక్ష్మి(85) మృతదేహం సోమవారం గ్రామ చెరువులో తేలియాడుతుండటంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వారు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని వెలికితీసి ఏలూరు సర్వజన ఆసుపత్రి మార్చురీకి తరలించారు. వృద్ధురాలు ప్రమాదవశాత్తూ పడిపోయి మృతి చెందిందా, ఇతర కారణాలున్నాయా అన్న విషయాలపై ఆరా తీస్తున్నారు. గ్రామీణ పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## పోలీస్ కమాండెంట్ రామకృష్ణ పదవీ విరమణ





**రాజమండ్రి, (విశాఖ సమాచారమ్):-** రాజమండ్రిలో స్పెషల్ పోలీస్ బెటాలియన్ కమాండెంట్ సీవీఏ రామకృష్ణ పదవీ విరమణ చేసారు. 62 ఏళ్ల జీవితంలో 41 సంవత్సరాలు పోలీస్ అధికారిగా పనిచేసారు. స్పెషల్ పోలీస్ ఎస్ఐ గా ఉద్యోగ పర్వం ప్రారంభించి ఎస్పీ హోదాలో పదవీ విరమణ చేసారు. ఉదయం స్థానిక కమాండింగ్ కార్యాలయంలో సహచరులు,ఉద్యోగుల సమక్షంలో అధికారికంగా పదవీ విరమణ చేస్తే...సాయంత్రం జాంపేట పోలీసు కళ్యాణమండపంలో స్నేహితుల,బంధువుల సమక్షంలో వేడుకగా జరుపుకున్నారు.

ఉద్యోగ పర్వంలో ఉత్తమ, అత్యుత్తమ, ఉత్కృష్ట, అత్యుత్కృష్ట పతకాలు రాష్ట్ర స్థాయిలో అందుకున్నారు. ఇండియన్ పోలీస్ మెడల్ రాష్ట్రపతి రామనాథ్ కోవింద్ చేతులమీదగా అందుకున్నారు. గుడ్ సర్వీస్ ఎంట్రీ వంటి ఎన్నో ప్రశంసా పత్రాలు అందుకున్నారు. రెగ్యులర్ పోలీసు సర్వీస్ లో దాదాపు ఎనిమిదేళ్లు స్టాఫ్ ఆఫీసర్ గా ఏపీడిజిపి కార్యాలయంలో పనిచేసారు. రాజమండ్రిలో చిన్ననాటి స్నేహితులు,ఆయనతో పాటు ఉద్యోగంలో చేరినప్పటి సహచర మిత్రులు వీడ్కోలు సత్కారం ఏర్పాటు చేశారు. మిత్రులు,బంధువులు రామకృష్ణ ,ఉదయభాస్కరి దంపతులను గజమాలలతో, దుస్సాలువాలతో సత్కరించారు. మిత్రులు,సహచరులు ఆయన చిన్ననాటి, ఉద్యోగ, జీవితానుభవాలను గుర్తుచేసి సంతోషం కలిగించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ఇన్నాళ్లు పోలీసు ఉద్యోగం వల్ల ఎంతో సంతృప్తి లభించిందని, ఇకపై సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభమవుతున్నదని, దానిలో కూడా విజయం సాధించే ప్రయత్నాలు చేస్తానని ధీమా వ్యక్తం చేసారు.

## ఇడా.. ఏదీ ప్రగతి జాడ



**ఏలూరు టూటౌన్, (విశాఖ సమాచారమ్):-** మూడు జిల్లాల పరిధిలో విస్తరించి ఉన్న ఏలూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ అభివృద్ధికి నోచుకోకుండా పోయింది. ఇడా ఆధ్వర్యంలో చేపట్టాల్సిన అనేక అభివృద్ధి పనులు కుంటుపడ్డాయి. వైకాపా పాలకుల నిర్లక్ష్యంతో ఎంతో ప్రతిష్ఠాత్మకమైన ఇడా మసకబారింది. వివిధ పనుల కోసం కేటాయించిన కోట్లాది రూపాయలను గత వైకాపా పాలకులు దుర్వినియోగం చేశారు. పార్కుల సుందరీకరణ, లేఅవుట్ల ఏర్పాటు, పచ్చదనంతోపాటు ఇతర ఆధునికీకరణ పనులు ఆమడ దూరంలో నిలిచాయి. ప్రస్తుతం ఇడాకు ఛైర్మన్‌గా నియమితులైన పెద్దిబోయిన శివప్రసాద్ ఈ నెల 2న ప్రమాణ స్వీకారం చేసి పదవీ బాధ్యతలు చేపట్టనున్న నేపథ్యంలో ఈ సమస్యలన్నీ ఆయనకు ఓ సవాల్‌గా మారనున్నాయి.

రాజ్యమేలిన నిర్లక్ష్యం.. గత వైకాపా పాలనలో నిర్లక్ష్యం రాజ్యమేలింది. ఇడా పరిధిలో ఏలూరు నగరంలో రూ.2.50 కోట్లతో వన్‌టౌన్‌లోని బావిశెట్టివారిపేట, శివగోపాలపురం, చొదిమెళ్ల, ఏసుపాదపురం ప్రాంతాల్లో చెరువుల ఆధునికీకరణకు పనులు చేపట్టాల్సి ఉండగా ప్రతిపాదనలు పంపించి వదిలేశారు. రూ.39 లక్షలతో పూళ్లలో చెరువు అభివృద్ధి, రూ.4 లక్షలతో ఏలూరు శనివారపుపేట రోడ్డులో డివైడర్ల మధ్యలో మొక్కల పెంపకం, రూ.2.10 కోట్లతో ఏలూరు దొండపాడు, శాంతినగర్, మోతేవారితోట, పొట్టిశ్రీరాముల పార్కు, పూళ్ల, తణుకులో రెండు పార్కులు అభివృద్ధి చేశామని చెబుతున్నా అనుకున్న స్థాయిలో జరగలేదని నిధులు పక్కదారి పట్టాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## వాహనాన్ని వెంటాడి..చోరులను వేటాడి



**రాజా నగరం, (విశాఖ సమాచారమ్):-** మనం ఇష్టపడి, కష్టపడి రూ.లక్షలు వెచ్చించి కొనుగోలు చేసిన వాహనం దొంగలపాలైతే అనుభవించే బాధ అంతా.. ఇంతా కాదు. ఈ సందర్భంలోనే సదరు వాహనాలకు జీపీఎస్ ట్రాకింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసుకుంటే వాహనాలు చోరీకి గురైనా ఆ వాహనం ఎక్కడ ఉందో త్వరితగతిన గుర్తించి స్వాధీనం చేసుకునేందుకు అవకాశం ఉంటుంది.

**ఎలా పనిచేస్తుందంటే..**

జీపీఎస్ ట్రాకింగ్ వ్యవస్థ ఏర్పాటు చేసుకున్న వాహనాలు చోరీకి గురైతే కచ్చితమైన సమాచారంతో తక్కువ సమయంలో రియల్‌టైమ్ ద్వారా వాహనాన్ని గుర్తించవచ్చు. మనం వాహనాన్ని నిలిపి ఉంచిన ప్రాంతం నుంచి ఎవరైనా అపహరించేందుకు ప్రయత్నిస్తే మన చరవాణికి హెచ్చరిక సమాచారం వస్తుంది. అంతేగాక వాహనం ఎక్కడికి వెళ్లిందో నమోదు చేస్తుంది. కొన్ని ట్రాకర్లకు అయితే ఉన్న చోటు నుంచి మనం ఇంజిన్‌ను ఆపేయవచ్చు. జీపీఎస్ సాయంతో పోలీసులు సైతం వాహనాన్ని త్వరగా గుర్తించి స్వాధీనం చేసుకునేందుకు వీలవుతుంది. రైతులకు ఇది మరింత ఉపయోగపడుతుందని పోలీసులు చెబుతున్నారు.

**సకాలంలో ఫిర్యాదు చేయాలి**

జీపీఎస్ వ్యవస్థ ఉన్న ఏదైనా వాహనం చోరీకి గురైతే వెంటనే సంబంధిత పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలి. దొంగతనానికి గురైన స్థలం, సమయం, రిజిస్ట్రేషన్ నంబరు, రంగు, వాహనం మోడల్ వంటి వివరాలు ఆ ఫిర్యాదులో ఉండాలి. పోలీసుల నుంచి ఎఫ్ఐఆర్ కాపీ తీసుకుని వాహన బీమా సంస్థకు తెలియజేస్తే పరిహారం పొందే అవకాశం ఉంది.

**సిమ్‌ను రీఛార్జ్ చేయించాలి**

వాహనాలకు జీపీఎస్ (గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్) ట్రాకింగ్ వ్యవస్థ ఏర్పరుచుకున్న సిమ్‌ను క్రమం తప్పకుండా రీఛార్జ్ చేయించాలి. అయితే నెట్‌వర్క్ సమస్య ఉన్నా, వాహనంలో బ్యాటరీ తొలగించినా ఇది పనిచేయదు. సిగ్నల్ జామర్లు ఉపయోగించినా ట్రాకర్ పనిచేయదు.

**ఏర్పాటు చేసుకుంటే మేలు**

వాహనదారులు జీపీఎస్ ట్రాకింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలి. ఇంటి ముందు సీసీ కెమెరాలు సైతం ఏర్పాటు చేసుకోవాలి. ఈ వ్యవస్థ వల్ల వాహనాల దొంగతనాలు గణనీయంగా తగ్గుతున్నాయి. సాంకేతికత భయంతో చోరులు దొంగిలించేందుకు భయపడుతున్నారు.

## విద్యారంగంలో చిరంజీవిని



**గాంధీనగర్:** కాకినాడకు చెందిన ప్రముఖ విద్యావేత్త, తూర్పుగోదావరి జిల్లా రచయితల సంఘం అధ్యక్షురాలు, అభ్యుదయ రచయిత్రి పి.చిరంజీవిని కుమారి (94) తన స్వగృహంలో అస్తమించారు. 1931 మార్చి 30న జన్మించిన ఆమె విద్య, సాహిత్య, క్రీడా, సేవా, స్త్రీ జనోద్ధరణ రంగాల్లో ఎన్నో సేవలందించారు. 1970లో డాక్టర్ పీవీఎన్ రాజుతో కలిసి ఐడియల్ విద్యాసంస్థలు స్థాపించారు. తమ విద్యాసంస్థల్లో సంస్కృతం బదులు తెలుగు భాషను ద్వితీయ భాషగా అమలు చేస్తూ భాషాభివృద్ధికి కృషి చేశారు. చిరంజీవిని కుమారి భర్త దివంగత పీఎస్.శర్మ 'సాతంత్ర్య సంగ్రామంలో తూర్పుగోదావరి' గ్రంథ రచయిత. ఉమ్మడి జిల్లా చరిత్రను తెలియజేసేలా రచయితలతో కలిసి తూర్పుగోదావరి జిల్లా చరిత్ర, సంస్కృతీ, జిల్లా సాహిత్య చరిత్ర గ్రంథాల రూపకల్పనలో కీలకంగా వ్యవహరించారు. బుక్స్ ఆఫ్ తెలుగు పొయిట్రీ, లేత మందారాలు-రక్త సిందూరాలు, ఆర్మీనియా కథలు-గాథలు, గోదావరి కలలు-అలలు వంటి పుస్తకాలు రాశారు. విమర్శకురాలిగానూ పేరుగాంచారు. ఏచూరి కల్పకంతో కలిసి ఆల్ ఇండియా వుమెన్ కాన్ఫరెన్స్ శాఖను స్థాపించడంలో కీలకపాత్ర పోషించారు. శ్రీవేణుగోపాల సంస్కృత ప్రచార సభ, ఈశ్వర పుస్తక భాండాగారం కార్యదర్శిగా పనిచేశారు. ఆంధ్రప్రదేశ్ హిస్టరీ కాంగ్రెస్, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య సభ్యురాలిగా పనిచేశారు. గోదావరి యూనివర్సిటీ సాధన సమితి(నేటి నన్నయ విశ్వవిద్యాలయం) ఉపాధ్యక్షురాలిగా, అసోసియేషన్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఆఫ్ ఇంజినీరింగ్ కాలేజెస్ అఫిలియేటెడ్ టు జేఎన్‌టీయూకే కాకినాడ ఉపాధ్యక్షురాలిగా సేవలందించారు. 2011లో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం కీర్తి పురస్కారంతో పాటు పలు పురస్కారాలు అందుకున్నారు.

## బతికుండగానే చంపేశారు



**కాకినాడ కలెక్టరేట్, (విశాఖ సమాచారమ్):-** తన కొడుకు బతికి ఉండగానే రేషన్‌కార్డులో చంపేశారని ఓ తల్లి ఆవేదన వ్యక్తం చేశారు. అందులో తన కుమారుడి పేరు చేర్చేలా చర్యలు తీసుకోవాలని మంత్రి నాదెండ్ల మనోహర్‌కు విన్నవించారు. కాకినాడకు వచ్చిన మంత్రికి ఆదివారం వినతిపత్రం అందజేశారు. వివరాల్లోకి వెళ్తే.. కాకినాడ మల్లయ్య అగ్రహారానికి చెందిన యాంద్రపు వెంకటలక్ష్మితో పాటు కుటుంబ సభ్యులు నలుగురుతో కలిపి గత తెదేపా ప్రభుత్వంలో రేషన్ కార్డు ఉంది. అందులో కాలమ్మ అనే వృద్ధురాలు మృతిచెందారు. జగన్ ప్రభుత్వం వచ్చాక రేషన్‌కార్డులను సచివాలయానికి మ్యాపింగ్ చేశారు. అందులో మరణించిన కాలమ్మ ఆధార్‌కార్డును నమోదు చేయకుండా, యాంద్రపు వెంకటలక్ష్మి కుమారుడు హరీష్ ఆధార్ కార్డును మ్యాపింగ్ చేశారు. దీంతో ఆమె బదులు హరీష్‌ను డిలీట్ ఆప్షన్‌లో పెట్టారు. కార్డులో అతని పేరు చేర్చాలని వెళ్తే.. అతడు మృతిచెందాడని చెబుతున్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ రాకపోవడంతో ప్రభుత్వ కళాశాలలో డిగ్రీలో చేరాడు.

## 'ఢీ' ఎస్సీ

**పామర్రు, (విశాఖ సమాచారమ్):-** ఉపాధ్యాయ నియామకాల కోసం ఈ నెల ఆరు నుంచి డీఎస్సీ పరీక్షలు మొదలు కానున్న విషయం తెలిసిందే. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో ఈ పరీక్షకు తీవ్ర పోటీ నెలకొంది. జిల్లావ్యాప్తంగా అన్ని యాజమాన్యాల పాఠశాలల్లో కలిపి మొత్తం 1,241 పోస్టులు ప్రకటించారు. వీటిని ఎదుర్కొనడానికి 63,004 మంది దరఖాస్తులు చేసుకున్నారు. అంటే ఒక్కో పోస్టుకు సగటున 50.76 మంది పోటీ పడుతున్నారు.

ఉమ్మడి జిల్లాలో వివిధ విభాగాల కింద మొత్తం 1,241 పోస్టులు భర్తీ చేస్తున్నారు. వీటిని దక్కించుకోవడానికి 38,617 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో పురుషులు 14,380 మంది కాగా.. మహిళలు 24,327 మంది ఉన్నారు. ఒక్కో అభ్యర్థి ఒకటి కంటే ఎక్కువగా దరఖాస్తు చేయడంతో వీటి సంఖ్య 63,004కు చేరింది.

మనదే రికార్డు

దరఖాస్తు దాఖలులో రాష్ట్రంలో మన జిల్లాయే మొదటి స్థానంలో నిలిచింది.

పురుషుల కన్నా మహిళలే ఎక్కువ మంది ఈ పరీక్ష రాయడానికి మన ఉమ్మడి జిల్లా నుంచి పోటీ పడుతున్నారు.

పరీక్షకు హాల్‌టికెట్లు ఆదివారం నుంచి డౌన్‌లోడ్ అవుతున్నాయి. జూన్ ఆరో తేదీ నుంచి 30వ తేదీ వరకూ కంప్యూటర్ ఆధారిత(సీబీటీ) విధానంలో పరీక్షలు జరుగుతాయి. ఆగస్టు రెండో వారంలో ఫలితాల వెల్లడిస్తామని, తదుపరి ఎంపిక ప్రక్రియ చేపడతామని అధికారులు చెబుతున్నారు.

**దివ్యాంగుల విభాగంలో తీవ్ర పోటీ**

ఉమ్మడి జిల్లాలో దివ్యాంగుల విభాగంలో తీవ్ర పోటీ నెలకొంది. వీహెచ్ విభాగంలో ఒక్క పోస్టుకు 159 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఓహెచ్ విభాగంలో 847 మంది దరఖాస్తులు చేసుకుంటే ఒక్క పోస్టు కూడా లేదు. ఎంహెచ్ విభాగంలో ఆరు పోస్టులు ఖాళీలుండగా ఆరుగురే దరఖాస్తులు చేయడం విశేషం. హెచ్‌హెచ్ విభాగంలో 36 మంది దరఖాస్తు చేసుకుంటే ఒక్క పోస్టూ లేదు.

## బిక్కవోలు సమీపంలో రైలులో పొగలు

**బిక్కవోలు, (విశాఖ సమాచారమ్):-** తూర్పు గోదావరి జిల్లా బిక్కవోలు సమీపంలో సోమవారం ఉదయం రైలులో పొగలు వచ్చాయి. దీంతో ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. విశాఖ నుంచి వెళ్లిన ఉదయ్ ఎక్స్‌ప్రెస్ బోగీలో పొగలు వ్యాపించినట్లు ప్రయాణికులు చెబుతున్నారు. ఈ కారణంగా 20 నిమిషాల పాటు రైలు నిలిచిపోయింది. వెంటనే రైల్వే అధికారులు మరమ్మతులు పూర్తి చేయడంతో రైలు బయలుదేరింది.

## కోవిడ్‌పై యుద్ధం




**రాజమహేంద్రవరం,** వైద్యం దేశవ్యాప్తంగా కొవిడ్ కేసులు పెరుగుతుండటంతో పాటు కాకినాడ జీజీహెచ్‌లో పదుల సంఖ్యలో కొవిడ్ పాజిటివ్‌లు నమోదవుతున్న వేళ అప్రమత్తతపై జిల్లా యంత్రాంగం దృష్టి సారించింది. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి జిల్లా వైద్యఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసింది. ఇందులో భాగంగా కొవిడ్‌పై యుద్ధానికి మందులు, పరీక్షలు, ఆక్సిజన్ పడకలపై ఆరా తీస్తోంది. రాజమహేంద్రవరం జీజీహెచ్‌తో పాటు జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో ఉండే పీహెచ్‌సీల్లో పరీక్షలు, మందులు, ఇతర చికిత్స అందుబాటులో ఉంచేలా ఏర్పాట్లు జరుగుతున్నారు. వీటితో పాటు ఇంటిగ్రేటెడ్ హెల్త్ సర్వేలెన్స్ ప్రోగ్రాం పోర్టల్‌లో నమోదైన ప్రైవేటు, ప్రభుత్వ ఆసుపత్రుల్లోనూ ఎన్ని ఆక్సిజన్ పడకలు అందుబాటులో ఉన్నాయి.. ఏఏ మందులు, ఇంజక్షన్లు ఉండాల్సి ఉంది.. పరీక్షలకు కిట్లు ఉన్నాయా లేదా అనే దానిపై ఆయా ఆసుపత్రుల వైద్యాధికారులు, ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలు పరిశీలన చేసుకోవాలని ఇప్పటికే ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది.

**నిర్ధారణకు సిద్ధం..**

జిల్లాలో రాజమహేంద్రవరం జీజీహెచ్‌తో పాటు ఐదు సీహెచ్‌సీలు, ఒక ప్రాంతీయ ఆసుపత్రి, 31 పీహెచ్‌సీలు, 15 పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలున్నాయి. ప్రస్తుతానికి జీజీహెచ్‌లో కొవిడ్ ర్యాపిడ్ పరీక్షలు జరుగుతున్నాయి. ఆర్టీపీసీఆర్ పరీక్షలకు నమూనాలను సేకరించి కాకినాడలోని వైరాలజీ ల్యాబ్‌కు పంపుతున్నారు. పీడితులు పెరిగితే సీహెచ్‌సీలు, పీహెచ్‌సీల్లో పరీక్షలు చేసేలా అధికారులు ప్రణాళిక చేస్తున్నారు. జిల్లా వైద్యఆరోగ్యశాఖ పరిధిలోని ఆసుపత్రులకు కొవిడ్ పరీక్షలు చేసే కిట్లు తెప్పిస్తున్నారు. ఇప్పటికే రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖకు ప్రతిపాదలను పంపించారు. రెండు మూడు రోజుల్లో పరీక్షలు ప్రారంభించడంతో పాటు ఔషధాలు సిద్ధం చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. డీఎంహెచ్‌వో కార్యాలయం దీనిని పర్యవేక్షిస్తోంది. లక్షణాలున్న వారికి స్థానికంగా పరీక్షలు చేసి చికిత్స అందించేలా చూస్తున్నారు.

**ఓ వ్యక్తికి పాజిటివ్..?**

జిల్లాలోని బలభద్రపురానికి చెందిన ఓ వ్యక్తి రెండు రోజుల కిందట కొవిడ్ లక్షణాలతో జీజీహెచ్‌కు రాగా వైద్యులు పరీక్షించారు. అతనికి మైక్రోబయాలజీ విభాగం సిబ్బంది ర్యాపిడ్ పరీక్ష చేయగా కొవిడ్ పాజిటివ్‌గా తేలినట్లు సమాచారం. ఆ నమూనాలను కాకినాడలోని ఆర్టీపీసీఆర్ ల్యాబ్‌కు పంపారని తెలుస్తోంది. దీనిపై అధికారికంగా ఎలాంటి ప్రకటన వెలువడలేదు.

## రేషన్ సరుకుల పంపిణీ పునఃప్రారంభం



**అరకులోయ, (విశాఖ సమాచారమ్):-** అల్లూరిజిల్లా అరకువేలి మండలానికి చెందిన చోంపి పంచాయతీ పరిధిలోని చోంపి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రేషన్ దుకాణాల ద్వారా నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమం పునఃప్రారంభమైంది. గ్రామ విఆర్వో అచ్చమ్మ, డిపో డీలర్ సరోజ సమక్షంలో గ్రామస్థుల ఆధ్వర్యంలో ఈ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా విఆర్వో అచ్చమ్మ మాట్లాడుతూ, "ప్రతి నెలా 1వ తేది నుండి 15వ తేది వరకు లబ్ధిదారులకు రేషన్ దుకాణాల ద్వారా నిత్యావసర సరుకులు అందుబాటులో ఉంటాయి. ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు, అలాగే సాయంత్రం 4:00 నుండి రాత్రి 8:00 గంటల వరకు పంపిణీ జరుగుతుంది" అని వివరించారు.

వృద్ధులు, దివ్యాంగుల కోసం ఇంటికే సరుకుల పంపిణీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇకపై ఆదివారాలు కూడా రేషన్ షాపులు తెరిచి ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అనంతగిరి మండల తెలుగుదేశం పార్టీ నూతన కమిటీ నియామకం



**అనంతగిరి, (విశాఖ సమాచారమ్):-** మండలలో ఇంతవరకు పార్టీ బలహీనంగా ఉన్నందున పార్టీ బలోపేతం కోసం పాత బాడీ ని రద్దుచేసి నూతన బాడీ ని నియమించడం జరిగిందని ఇప్పటికే నూతన అధ్యక్షులు గా ప్రకటించబడిన సోవేరి సుబ్బారావు పార్టీ ఇంచార్జ్ సియారి దొన్ను దొర ఆదేశాల మేరకు మిగతా ప్రధాన కార్యదర్శి మజ్జి భీమరాజు గా ఉపాధ్యక్షులు పొండోయి జగనబాబు లను ప్రకటించడమైనది అని సోమవారం విలేకరుల సమక్షంలో తెలిపారు. ఈ కారిక్రమం లో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు వి శంకరరావు ఎస్ గురువులు పాంగి భీమన్న ఎం రంజిత్ కే అప్పన్న ఎస్ ధర్మ ఎం రామునాయుడు ఎస్ లక్ష్మి కే నానాజీ క్లస్టర్ ఇంచార్జి లు బి మహేష్ పి బాబి తదితరులు పాల్గొనడం జరిగింది.

## అనపర్తిలో పూర్వ విద్యార్థుల కలయిక

### అనపర్తి బాలికోన్నత పాఠశాల 2006-07 బ్యాచ్



**అనపర్తి, (విశాఖ సమాచారమ్):-** అనపర్తిలోని ద్వారంపూడి బుల్లెమ్మాయి జడ్పీ బాలికోన్నత పాఠశాలలో 2006-07 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న విద్యార్థినులు పాఠశాలలో కలుసుకుని సందడి చేశారు. తాము విద్యనభ్యసించిన తరగతి గదుల్లో 18 ఏళ్ల తరువాత కూర్చుని నాటిఅనుభూతులను, అల్లరి చేష్టలను నెమరువేసుకున్నారు. ఎవరెవరు ఏమి చేస్తున్నారో వివరాలు అడిగితెలుసుకుంటూ రోజంతా ఉత్సాహంగా గడిపారు. ఈకలయికకు కృషి చేసిన నల్లమిల్లి సునీ తను స్నేహితులు అభినందించారు.కార్యక్రమంలోనల్లమిల్లి భార్గవి, లావణ్య, శ్రీ మాధురి, శిరీష,ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

## నీటిపై తేలియాడుతూ.. యోగాసనాలు

### నీటిలో దీపాలతో గీతా శ్రీకాంత్ ఆసనం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** సంఘ సేవకురాలు, పారిశ్రామికవేత్త డాక్టర్ యార్లగడ్డ గీతా శ్రీకాంత్ నీటిపై తేలియాడుతూ వివిధ యోగాసనాలు వేసి అబ్బురపరిచారు. ఆదివారం సాయంత్రం ఎంవీపీకాలనీ ఎస్3 స్పోర్ట్స్ ఏరినాలో ఆర్ట్ ఆఫ్ లివింగ్, విశాఖ పరిపాలనా విభాగం ఆధ్వర్యంలో క్రీడలు, ఆయుష్ విభాగాల సంయుక్త సహకారంతో జలయోగా ప్రదర్శించారు. సుమారు 30 రకాల ఆసనాలు వేశారు. 30 ఏళ్ల వయసులో కుమార్తెకు ఈత నేర్పించే క్రమంలో తాను కూడా నేర్చుకున్నానని, యోగా ప్రదర్శన అందరూ చేస్తుంటారని అందుకు భిన్నంగా ఉండేలా జలయోగా సాధన ప్రారంభించానని ఆమె తెలిపారు. పదేళ్లక్రితం వెన్నుముకకు శస్త్రచికిత్స జరిగిందని ఇక నడవలేనని వైద్యులు సూచించారన్నారు. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, హిమాలయ యోగి ప్రభాకర్ గురూజీ, ఆయుష్ ఆర్‌డీడీ ఝాన్సీ, సుమ తదితరులు పాల్గొన్నారు.

## బాలల హక్కుల పరిరక్షణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన మన ధ్యేయం

### విశ్రాంత కార్మిక శాఖ ఉప కమిషనర్ ఎన్ సూర్యనారాయణ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** ఆడివివరం శాఖ గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా సోమవారం జరిగిన కార్యక్రమంలో విశ్రాంత కార్మిక శాఖ ఉప కమిషనర్ ఎన్ సూర్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు 14 సంవత్సరం ల వయస్సు వరకూ తప్పక చదువు కోవాలని, భావి భారత పౌరులు గా తీర్చి దిద్దాలనే ఉద్దేశంతో నే రాష్ట్ర ప్రభుత్వం వేసవి విజ్ఞాన శిబిరం ద్వారా విద్య అందరికీ దగ్గర చేసిందన్నారు. బాలల హక్కులను కూడా రూపొందించి మధ్యాహ్న భోజన పథకం అమలు చేసి పౌష్టికాహారం అందచేస్తుందని, అన్నారు.

బాలలకు సంబంధించి ఆపదలు కలిగినట్లయితే వెంటనే హెల్ప్ లైన్ ను సంప్రదించాలన్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన గురించి వివరించారు. అలాగే విద్యార్థులు తో ముచ్చటిస్తూ. ఒక లక్ష్య సాధన తో ఎదగాలని ఆకాంక్షించారు. విశ్రాంత ప్రధానోపాధ్యాయులు కె.గౌరి శంకర రావు, కె ఎస్ ఆర్ మూర్తి లు మాట్లాడుతూ విద్య ఆవశ్యకత భాష ప్రావీణ్యం, క్రమశిక్షణ,సాధన ప్రయోగాలు సృజనాత్మక అంశాలు వేసవి విజ్ఞాన శిబిరం ద్వారా ఉపయోగమని తెలిపారు. స్థానిక కార్మిక నాయకులు సి హెచ్ ఎస్ ఎన్ రాజు సారథ్యం వహించగా లైబ్రేరియన్ ఎన్ వి నరసింహం వందన సమర్పణ చేశారు. అనంతరం విద్యార్థులు కు బిస్కట్ చాక్లెట్ లు పెన్నులు పంపిణీ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో పాఠకులు టి పి కె వర్మ, దేముళ్ళు తదితరులు పాల్గొన్నారు.

## వెన్నుపోటు దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ



**పరవాడ, (విశాఖ సమాచారమ్):-** పరవాడ మండల వై.సి.పి పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు కోన రామారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పెందుర్తి మాజీ ఎమ్మెల్యే, పార్టీ సమన్వయకర్త అన్నంరెడ్డి అదీప్ రాజ్ వై.సి.పి రాష్ట్ర సీఈసీ సభ్యులు పైల శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా హాజరై పార్టీ నాయకులతో నూతన మండల కమిటీ కోరకు చర్చించి తదనంతరం వెన్నుపోటు దినోత్సవం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అదీప్ రాజ్ మాట్లాడుతూ వై.సి.పి పార్టీ ని బూత్ లెవెల్ నుండి సంస్థగతంగా బలోపేతం చెయ్యడమే లక్ష్యంగా పార్టీ అడుగులు వేస్తుందని అన్నారు. మండల స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు పార్టీ కమిటీల నియామకం యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని , నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి అందరూ అంకితభావంతో పనిచేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీలు లు బంధం నాగేశ్వరరావు, బూస అప్పలరాజు, పార్టీ సీనియర్ నాయకులు చుక్క రామునాయుడు, పార్టీ జిల్లా అదికార ప్రతినిధి కోటాన రాము, పార్టీ సర్పంచ్ లు వెన్నల అప్పారావు, గొర్లి గోపి అమ్ములు, కుంద్రపు వరలక్ష్మీ సీతారామయ్య, పల్లా నాగమణి అప్పారావు(కబాడి) , పెది శెట్టి పూజా శేఖర్, ఎంపిటిసి గొర్లి వరలక్ష్మి ఎరుకు నాయుడు, మాజీ పి.ఎ.సి.ఎస్ చైర్మన్ బురద రాజు , మండల యూత్ అధ్యక్షులు బండారు శ్రరణ్ కుమార్ కూంద్రపు అప్పల నాయుడు బొద్దపు చిన్నారావు, మాజీ ఎంపిటిసి కావలి రాజు, కావలివాసు, పల్లా గోవింద్ , ఈదలపాక సన్యాసిరావు, మొల్లి వెంకట్, ఎం. ఎ నాయుడు ,పైల వెంకటరావు, వెన్నల సింహాద్రి, రోంగలి నాయుడు, ఎర్ర మసేన్, స్పీడ్ మసేన్, గండి సూరిబాబు, మాసవరపు అప్పారావు , కుంద్రపు ఉమామహేశ్వరి, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆరిపోయిన ఆశల దీపాలు

### రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకుల దుర్మరణం





**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** జీవితాంతం అండగా ఉంటారనుకున్న తమ బిడ్డలు అర్ధంతరంగా తనువు చాలించడంతో కుటుంబీకుల రోదన అంతా ఇంతా కాదు. బాగా చదువుకుని ప్రయోజకులై ఇంటిని నడిపిస్తారనుకుంటే తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయారంటూ బోరున విలపించారు. పెందుర్తి జాతీయ రహదారిపై ఆదివారం సాయంత్రం జరిగిన ప్రమాదంలో ఇద్దరు యువకులు దుర్మరణం చెందారు. ఈ ఘటనకు సంబంధించి పెందుర్తి ట్రాఫిక్ ఎస్ఐ నరసింగరాజు, స్థానికులు తెలిపిన వివరాలిలా.. పెందుర్తి రాజుచెరువు ప్రాంతానికి చెందిన శరగడం డాని సత్య అవినాశ్ (21)కు తల్లిదండ్రులు, సోదరి ఉన్నారు. తండ్రి శ్రీనివాసరావు భీమిలి ఎంపీడీవో కార్యాలయ ఉద్యోగి. అవినాశ్ విజయనగరం మహారాజ కళాశాలలో ఇంజినీరింగ్ రెండో ఏడాది చదువుతున్నాడు. పెందుర్తి కూడలి ప్రాంతానికి చెందిన మద్దాల శ్రీరామ్ (19) తండ్రి సతీశ్ నాలుగేళ్ల కిందట మరణించగా.. తల్లి సుధారాణి, అక్క ఉన్నారు. శ్రీరామ్ ఇంటర్ పూర్తి చేసుకుని ఇటీవల ఏపీఈఏపీసెట్ రాశాడు.

అవినాశ్, శ్రీరామ్ స్నేహితులు. వీరు చినముషిడివాడలో ఉంటున్న మరో మిత్రుడికి చెందిన 400 సీసీ సామర్థ్యం గల ద్విచక్ర వాహనం తీసుకుని పాత పెందుర్తి నుంచి జాతీయ రహదారి సేవా మార్గంలో రాజయ్యపేట వైపు అతి వేగంగా వెళ్లారు. ఆ సమయంలో వాహనాన్ని అదుపు చేయలేక విభాగినిని బలంగా ఢీకొట్టి కొన్ని మీటర్ల దూరం వాహనంతో పాటు ఎగిరిపడ్డారు. ఈ ఘటనలో వీరి తలలు రోడ్డును బలంగా ఢీకొట్టడం, వాహనం నడిపిన యువకుడు హెల్మెట్ ధరించినప్పటికీ బెల్టు పెట్టుకోకపోవడంతో ఇద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాద సమాచారం తెలుసుకున్న పెందుర్తి సీఐ కె.వి.సతీశ్‌కుమార్, వెస్ట్ డివిజన్ ట్రాఫిక్ సీఐ శ్రీనివాసరావు, పెందుర్తి ట్రాఫిక్ ఎస్ఐ నరసింగరాజు, ఇతర సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని ఆధారాలు సేకరించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు. ఒకే ప్రాంతానికి చెందిన ఇద్దరు యువకులు ప్రాణాలు కోల్పోవడంతో స్థానికంగా విషాద ఛాయలు అలముకున్నాయి.

## జీవీఎంసీ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" లో 57 వినతులు

### నగర మేయర్ పీలా శ్రీనివాసరావు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (%ూ+=ూ%) కు 57 వినతులు వచ్చాయని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయం లోని పాత సమావేశ మందిరం లో అదనపు కమీషనరు డి.వి.రమణమూర్తి తో కలసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా నగర మేయర్ పీలా శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జివిఎంసికి సంబంధించి 57 అర్జీలు/ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా 2వ జోన్ కు 09, 3వ జోన్ కు 06, 4వ జోన్ కు 04, 5వ జోన్ కు 13, 6వ జోనుకు 08, 8వ జోన్ కు 05, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 12 ఫిర్యాదులు అందాయని తెలిపారు. అలాగే జివిఎంసి అడ్మినిస్ట్రేషన్ %ఽ% అకౌంట్సు విభాగమునకు 05, రెవెన్యూ విభాగమునకు 07, ప్రజారోగ్య విభాగమునకు 05, పట్టణ ప్రణాళిక విభాగమునకు 26, ఇంజినీరింగు విభాగమునకు 13, మొక్కల విభాగమునకు 01 కలిపి మొత్తంగా 57 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు.

అనంతరం అదనపు కమిషనర్ మాట్లాడుతూ ఈ ఫిర్యాదులకు సంబంధించిన విభాగాధిపతులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను/ఫిర్యాదులను ప్రతి రోజు పరిశీలిస్తూ, నిర్ణీత సమయంలో పరిష్కరించాలని, వచ్చిన అర్జీలపై అధికారులు వెంటనే స్పందించి కార్యాచరణ చేపట్టాలని, ప్రతివారం అదే ఫిర్యాదులు తిరిగి ప్రజలు సమర్పించకుండా ఆయా సమస్యలను నిర్ణీత సమయం లో పరిష్కరించాలని జివిఎంసి అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ప్రధాన వైద్యాధికారి డా.ఇ.ఎన్.వి.నరేష్ కుమార్, చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకారరావు, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి. వాసుదేవ రెడ్డి,డిసిఆర్ ఎస్. శ్రీనివాసరావు, ఫైనాన్సు అడ్వైజర్ మల్లి కాంబ, పర్యవేక్షక ఇంజనీర్లు సంపత్ కుమార్, కృష్ణారావు, శ్రీనివాసరావు, కె.వి.ఎన్. రవి, డిడిహెచ్ ఎమ్.దామోదరరావు, యుసిడి -పి.ఒ డి.లక్ష్మి, డిపిఓలు ఎం.వీ.డి ఫణి రామ్, ఎల్.సురేష్, సివిఒ డా.ఎన్.కిషోర్, స్పోర్ట్స్ డైరెక్టర్ రాజు, ఏసీబీ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆరిలోవలో రేషన్ పంపిణీ



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):-** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జూన్ నెల నుండి రేషన్ డిపోల ద్వారారేషన్ కార్డ్ లబ్ధిదారులు కు రేషన్ పంపిణి చేయుటకు నిర్ణయించిన సందర్భంగా, విశాఖ తూర్పు,12వ వార్డు, డిపో నెంబర్, 228లో, రాష్ట్ర టీడీపీ, ఆర్గనైజింగ్ సెక్రటరీ, ఒమ్మి సన్యారావు గారు ప్రారంభించారు అనంతరం రేషన్ కార్డ్ దారులకు రేషణపంపిణి చేసారు, ఆరిలోవ ఉన్న డిపోలలో రేషన్ పంపిణిని పర్యవేక్షించిరి రేషన్ కొరకు వచ్చినవారిని వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి, నారా చంద్రబాబు నాయుడు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వారికి వివరించిరి ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు, గాడి సత్యం, పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, ఒమ్మి పోలరావు, పార్లమెంట్ సెక్రటరీ, ఏడువాక సన్యాసిరావు,వార్డు సెక్రటరీ, పోతిన భరత్, సూరల బ్రహ్మం, డబ్బిరు నాగరాజు,నమ్మి గణేష్, రాపర్తి గణపతి, సర్వసిద్ధి గోపి ధనల ఈశ్వరరావు, రవి కుమార్, బసవ దేముళ్ళు, పందిరి నర్సింగ్, పైడి మల్లేశ్వరరావు శ్రీను, తిమోతి, నాయకులు, పాల్గొన్నారు.

## పేదలకు రెండు సెంట్ల ఇంటి స్థలం ఇవ్వాలి

### సిపిఐ డిమాండ్



**గాజువాక, (విశాఖ సమాచారమ్):-** అర్హులైన పేదలకు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్ల ఇంటి స్థలాన్ని ఇవ్వాలని సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు సోమవారం గాజువాక తహసీల్దార్ కార్యాలయం వద్ద సిపిఐ పార్టీ ధర్నా నిర్వహించింది . ధర్నా నుద్దేశించి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కసి రెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రం లోని కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు అర్హులైన పేదలకు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్ల ఇంటి స్థలం ఇస్తానని హామీ ఇచ్చిందని , ఏడాది గడిచినప్పటికి ఇచ్చిన హామీ నీ నిలబెట్టు కోలేదని విమర్శించారు . సూపర్ సిక్స్ హామీలను కూడా అమలు చేయలేదని అన్నారు . రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కిచ్చిన హామీలన్నింటినీ అమలు పరచాలని డిమాండ్ చేసారు. అనంతరం గాజువాక డిప్యూటీ తహసీల్దార్ బి.శ్రీనివాసరావు కు సిపిఐ ప్రతినిధి వర్గం వినతి పత్రం అందజేసింది . ఈ ధర్నా లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు కె.వనజాక్షి , జిల్లా సమితి సభ్యులు జి.ఆనంద్ , కె. అచ్యుత రావు ,పిల్లా పద్మ,. పెదపూడి దుర్గారావు, పల్లే టి పోలయ్య ,చంద్ర శేఖర్ ,,శివ ,గణేష్ పాల్గొన్నారు.

## చరిత్రలో ఈ రోజు (జూన్ 3)

**సంఘటనలు:**

1947: బ్రిటీషు వైస్రాయి మౌంట్‌బాటన్ స్వాతంత్ర్యానంతరం భారతదేశంలోని స్వదేశసంస్థానాలకు సార్వభౌమత్వం తొలగిస్తున్నట్లు ప్రకటించాడు.

1962: ఫ్రాన్స్ లోని ఓర్లీ విమానాశ్రయం లో బోయింగ్ 707 విమానం దుర్ఘటన.

1984 : అమృత్‌సర్లో గల సిక్కుల దేవాలయం స్వర్ణదేవాలయంలో ఆపరేషన్ బ్లూస్టార్ మొదల్కెనది. ఇది జూన్ 6 వరకు జరిగింది.

**జననాలు:**

1726: జేమ్స్ హట్టన్ స్కాటిష్ తత్వవేత్త, ప్రకృతి ప్రియుడు

1911: గుమ్మలూరి సత్యనారాయణ, డెల్టా శిల్పి-ఆర్థర్ కాటన్ అనే ఉద్గ్రంథం వ్రాశారు. రామాయణ హితోపదేశం పేర రామాయణ రహస్యాలను వెలువరించారు.

1924: కరుణానిధి, భారత దేశ రాజకీయవేత్త, తమిళనాడు 15 వ ముఖ్యమంత్రి.

1930: జార్జి ఫెర్నాండెజ్, భారత రాజకీయవేత్త.

1952: బండి నారాయణస్వామి, కథారచయిత, నవలాకారుడు. 'స్వామి' పేరుతో పేరొందాడు.

1965: సురీందర్ ఖన్నా, భారత క్రికెట్ జట్టు మాజీ క్రీడాకారుడు.

1966: రాధ, భారతీయ సినీనటి.

1972: టి. హరీశ్ రావు, తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీకి చెందిన రాజకీయ నాయకుడు.

1973: రాజేష్ కృష్ణన్, కన్నడ, తెలుగు, నేపథ్య గాయకుడు.

**మరణాలు:**

1657: విలియం హార్వే, రక్త ప్రసరణ సిద్ధాంతాన్ని వివరించిన ఆంగ్ల వైద్యుడు.

1979: సంగం లక్ష్మీబాయి, స్వాతంత్ర్య సమరయోధురాలు, భారత లోక్ సభ సభ్యురాలు.

2004: గరిమెళ్ళ రామమూర్తి, నటులు, నాటకసంస్థ నిర్వాహకులు.

2007: రత్నమాల (నటి), నటన సినీ ప్రపంచములో పలువురి మన్ననలను అందుకొన్నది.

2011: కరుటూరి సూర్యారావు, కష్టే ఫలీ అనే నానుడి నిజము చేసిన గొప్ప వ్యవసాయ, వ్యాపార, పారిశ్రామిక వేత్త.

2016: ముహమ్మద్ ఆలీ, విశ్వవిఖ్యాత బాక్సింగ్ ఛాంపియన్

2019: బి.కె.బిర్లా బిర్లా కుటుంబానికి చెందిన భారతీయ వ్యాపారవేత్త.

**దినోత్సవం:**

ప్రపంచ సైకిల్ దినోత్సవం

# క్రీడా సమాచారమ్

## సర్ఫరాజ్ ఖాన్.. కళ్లు చెదిరే క్యాచ్



**ఇంటర్నెట్ డెస్క్:** భారత్ ఎ, ఇంగ్లండ్ లయన్స్‌కు మధ్య తొలి అనధికారిక టెస్ట్ మ్యాచ్ హోరాహోరీగా సాగుతోంది. కరుణ్‌నాయర్ 204 పరుగుల విన్యాసంతో తొలుత బ్యాటింగ్ చేసిన ఇండియా ఎ.. స్కోర్ బోర్డుపై 557 పరుగుల్ని నమోదు చేయగలిగింది. ఛేదనలో మూడోరోజు ఆట ముగిసేసరికి ఇంగ్లండ్ లయన్స్ ఏడు వికెట్లు నష్టపోయి 527 రన్స్ చేసింది. ఆతిథ్య జట్టు ఇంకా 30 పరుగులు వెనకంజలోనే ఉంది. టామ్ హైన్స్ 171 రన్స్ చేయడంతో ఇంగ్లండ్ లయన్స్ పుంజుకుంది. అయితే ఇండియా ఎ ఆటగాడు సర్ఫరాజ్ ఖాన్ కళ్లు చెదిరే క్యాచ్ అందుకొని హైన్స్‌ను పెవిలియన్‌కు పంపాడు. ఈ క్యాచ్ అందరి దృష్టినీ ఆకర్షించింది.

శార్దూల్ ఠాకూర్ వేసిన ఫుల్లర్ డెలివరీని ఆఫ్ సైడ్ డ్రైవ్ ఆడటానికి హైన్స్ ప్రయత్నించాడు. బంతి బ్యాట్ అంచును తాకి మొదటి స్లిప్ వైపునకు దూసుకెళ్లింది. మెరుపువేగంతో సర్ఫరాజ్ ఖాన్ తన ఎడమవైపునకు దూకి అద్భుతమైన క్యాచ్‌ను అందుకున్నాడు. తన బరువు, ఫిట్‌నెస్‌పై వస్తున్న విమర్శలకు అతడు ఈ స్టన్నింగ్ క్యాచ్ ద్వారా సమాధానం చెప్పినట్లైంది. ఇంగ్లండ్‌తో జరగనున్న అయిదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌కు ముందు సర్ఫరాజ్ కఠినమైన డైట్ ప్లాన్ ద్వారా 10 కిలోలు తగ్గినట్లు సమాచారం. తన ఫిట్‌నెస్‌ను మెరుగుపరుచుకోవడానికి అతడు ఉడికించిన కూరగాయలు, చికెన్‌తో కూడిన ఆహారం తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. అయితే, ఇంగ్లండ్‌తో జరిగే టెస్ట్ సిరీస్‌కు.. దురదృష్టవశాత్తూ సర్ఫరాజ్ ఖాన్ టీమ్‌ఇండియాలో స్థానం సంపాదించలేకపోయాడు.

## శ్రేయస్ అయ్యర్ బ్యాటింగ్ అద్భుతం: హార్దిక్ పాండ్య



**ఇంటర్నెట్ డెస్క్:** ఐపీఎల్ 2025 సీజన్ క్వాలిఫయర్- 2లో భాగంగా ముంబయి ఇండియన్స్ , పంజాబ్ కింగ్స్ మధ్య అహ్మదాబాద్ వేదికగా ఆదివారం మ్యాచ్ జరిగింది. ఈ పోరులో పంజాబ్ కింగ్స్ 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. వర్షం కారణంగా రెండు గంటలు ఆలస్యంగా ప్రారంభమైన ఈ మ్యాచ్‌లో తొలుత ముంబయి బ్యాటింగ్‌కు దిగింది. 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 203 పరుగులు చేయగలిగింది. లక్ష్య ఛేదనలో పంజాబ్ కింగ్స్ అదరగొట్టింది. మరో ఓవర్ మిగిలి ఉండగానే 5 వికెట్ల నష్టానికి 207 పరుగులు చేసింది. దీంతో ముంబయి ఇంటిముఖం పట్టింది. ఐపీఎల్ ఫైనల్స్‌లో పంజాబ్ కింగ్స్ మంగళవారం అహ్మదాబాద్ వేదికగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో తలపడనుంది.

పంజాబ్, ముంబయి మ్యాచ్ అనంతరం హార్దిక్ పాండ్య మాట్లాడాడు. శ్రేయస్ అయ్యర్ చక్కగా బ్యాటింగ్ చేశాడని, తమ బౌలర్లు అనుకున్న మేరకు రాణించలేకపోయారని అన్నాడు. 'శ్రేయస్ అయ్యర్ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. అవకాశాలను సద్వినియోగం చేసుకొని పరుగులు రాబట్టాడు. మా జట్టు మంచి స్కోరే చేసింది. కానీ మా బౌలింగ్ యూనిట్ అనుకున్నవిధంగా విజయం సాధించలేకపోయింది. మేం అనుకున్నట్లుగా మా ప్రణాళికలను అమలు చేయలేకపోయాం. కీలక సమయంలో బుమ్రా సేవలను సరిగా ఉపయోగించుకోలేకపోయాం' అని హార్దిక్ పాండ్య అన్నాడు.

ఈ మ్యాచ్‌లో శ్రేయస్ అయ్యర్ 212.20 స్ట్రైక్‌రేట్‌తో 41 బంతుల్లో 87 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఇందులో 5 ఫోర్లు, 8 సిక్స్‌లు ఉన్నాయి. అంటే ఏకంగా 68 పరుగులు.. ఫోర్లు, సిక్స్‌ల ద్వారానే సాధించాడు.

## రిటైర్మెంట్ ప్రకటించిన గ్లెన్ మాక్స్‌వెల్




ఆస్ట్రేలియా స్టార్ ఆల్‌రౌండర్ గ్లెన్ మాక్స్‌వెల్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. అంతర్జాతీయ వన్డేలకు మాక్స్‌వెల్ వీడ్కోలు పలికాడు. ఫైనల్ వర్డ్ పాడ్‌కాస్ట్‌కు ఇ?చ్చిన ఇంటర్వ్యూలో మాక్సీ తన నిర్ణయాన్ని వెల్లడించాడు. 2027 వన్డే ప్రపంచకప్‌ను దృష్టిలో పెట్టుకుని తన స్థానంలో యువ ఆటగాళ్లకు అవకాశమిచ్చేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు 36 ఏళ్ల మాక్స్‌వెల్ వెల్లడించాడు.

ఆసీస్ చీఫ్ సెలక్టర్ జార్జ్ బెయిలీతో చర్చించాకే 50 ఓవర్ల ఫార్మాట్ నుంచి తన తప్పుకుంటున్నట్లు ఈ స్టార్ ఆల్‌రౌండర్ తెలిపాడు. పదేపదే గాయాల బారిన పడడం కూడా మాక్సీ ఆకస్మిక రిటైర్మెంట్‌కు ఒక ప్రధాన కారణం కావచ్చు. ఇక ఈ విషయాన్ని క్రికెట్ ఆస్ట్రేలియా కూడా ధ్రువీకరించింది. 2012లో ఆస్ట్రేలియా తరఫున అరంగేట్రం చేసిన మాక్స్‌వెల్.. తన 13 ఏళ్ల వన్డే కెరీర్‌లో ఎన్నో అసాధారణ ఘనతలను అందుకున్నాడు.

ముఖ్యంగా వన్డే ప్రపంచకప్-2023లో అఫ్గానిస్తాన్‌పై మాక్సీ ఆడిన ఇన్నింగ్స్ సదరు క్రికెట్ అభిమానికి ఎప్పటికీ గుర్తుండిపోతుంది. ఓ వైపు గాయంతో బాధపడుతూ ఒంటి కాలితో అఫ్గానిస్తాన్‌పై విరోచిత డబుల్ సెంచరీతో మాక్స్‌వెల్ చెలరేగాడు. ఆఖరి వరకు క్రీజులో ఉండి తన జట్టును సెమీఫైనల్‌కు మాక్స్‌వెల్ చేర్చాడు.

ఇక తన వన్డే కెరీర్ లో 149 వన్డేలు ఆడిన మాక్స్ వెల్.. 4,000 పరుగులు సాధించాడు. అదేవిధంగా అతడు 77 వికెట్లు కూడా వన్డేల్లో పడగొట్టాడు. 2015, 2019లో ఆస్ట్రేలియా ప్రపంచ కప్ విజయాలు సాధించడంలో గ్లెన్ మాక్స్‌వెల్ కీలక పాత్ర పోషించాడు. చివరగా ఆస్ట్రేలియా తరఫున వన్డే మ్యాచ్ ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడాడు. కాగా దాదాపు ఎనిమిదేళ్ల నుంచి టెస్టులకు కూడా దూరంగా ఉన్న మాక్స్‌వెల్.. ఇకపై కేవలం టీ20ల్లో మాత్రమే కొనసాగే ఛాన్స్ ఉంది.

## అనుకోకుండా కలిసి ప్రేమికులమయ్యాం: ఆమిర్ ఖాన్

**ఇంటర్నెట్ డెస్క్:** బాలీవుడ్ అగ్ర కథానాయకుడు ఆమిర్ ఖాన్ ఇటీవల తన ప్రేమ సంగతి వెల్లడించిన విషయం తెలిసిందే. గౌరీ స్ప్రాట్‌తో డేటింగ్‌లో ఉన్నట్లు చెప్పారు. తాజాగా మరోసారి వారి ప్రేమ గురించి ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ప్రేమలో పడాలనే ఆలోచనకు తాను చాలా సంవత్సరాలు దూరంగా ఉన్నట్లు తెలిపారు.

"నేను గౌరీని కలవడానికి ముందు థెరపీ చేయించుకున్నాను. దాని తర్వాత నన్ను నేను ప్రేమించుకోవడం ప్రారంభించాను. నా ఆరోగ్యంపై దృష్టిపెట్టాను. నా స్నేహితులు కూడా ప్రతి విషయంలోనూ మద్దతుగా నిలిచారు. నేను, గౌరీ అనుకోకుండా కలిశాం. ఆ తర్వాత స్నేహితులమయ్యాం. కొన్నేళ్ల తర్వాత మా మధ్య ప్రేమ పుట్టింది. నాకు పిల్లలు, తల్లిదండ్రులు ఉన్నారు. వారందరితో రోజంతా గడుపుతాను. భాగస్వామి అవసరం లేదని భావించేవాడిని. ఇప్పుడు మా మధ్య నిజమైన ప్రేమ ఉంది. మేం భార్యాభర్తలు కాకపోవచ్చు.. కానీ, ఎప్పటికీ కుటుంబంగానే ఉంటాం" అని చెప్పారు.

ఈ ఏడాది తన 60వ పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రెస్‌మీట్‌లో గౌరీ స్ప్రాట్‌తో రిలేషన్ గురించి ఆమిర్ బయటపెట్టారు. ఏడాదిన్నర నుంచి ఆమెతో డేటింగ్‌లో ఉన్నట్లు వెల్లడించారు. అంతేకాకుండా ఆమెను మీడియాకు పరిచయం చేశారు. గౌరీ కొంతకాలంగా ఆమిర్‌ఖాన్ నిర్మాణసంస్థలో సహాయకురాలిగా పనిచేస్తున్నారు. వీరి మధ్య 25 ఏళ్ల స్నేహబంధం ఉంది.

ఇక ఆమిర్ తాజా సినిమాల విషయానికొస్తే.. ప్రస్తుతం ఆయన నటించిన 'సితారే జమీన్ పర్' విడుదలకు సిద్ధంగా ఉంది. జూన్ 20న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకురానుంది. ఇది రిలీజ్ అయిన తర్వాత తన కలల ప్రాజెక్టు 'మహాభారతం'ను పట్టాలెక్కించడానికి సన్నాహాలు మొదలుపెట్టనున్నట్లు తెలిపారు. ఈ చిత్రాన్ని వెండితెరపై ప్రేక్షకులకు అద్భుతంగా చూపించాలని కలలు కంటున్నట్లు తెలిపారు.

## మరో హారర్ చిత్రంలో నుస్రత్?



'సింగమ్', 'సూర్యవంశీ' లాంటి యాక్షన్ చిత్రాలతో మెప్పించిన బాలీవుడ్ దర్శకుడు రోహిత్ శెట్టి. ఇప్పుడాయన రూటు మార్చి ఓ హారర్ సినిమాతో ప్రేక్షకులను భయపెట్టడానికి సన్నద్ధమవుతున్నారు. రోహిత్ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ చిత్రంలో బాలీవుడ్ నాయిక నుస్రత్ భరుచా ప్రధాన పాత్ర పోషిస్తున్నట్లు సమాచారం. "ప్రస్తుతం సినీప్రియులు ఎక్కువగా హారర్ సినిమాలపై ఆసక్తి చూపుతున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని నుస్రత్‌తో ఓ హారర్ ప్రాజెక్టును సిద్ధం చేశారు రోహిత్ శెట్టి. దీనికి ఇ నివాస్ దర్శకత్వం వహించనున్నారు. ఈ ఏడాది ఆఖర్లో సెట్స్‌పైకి వెళ్లనుంది. ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ దశలో ఉన్న ఈ సినిమా అతీంద్రియ శక్తులతో పోరాడుతూ ఓ స్త్రీ చుట్టూ తిరుగుతుంది. త్వరలో పూర్తి వివరాల్ని అధికారికంగా వెల్లడించనున్నార"ని రోహిత్ సన్నిహిత వర్గాలు తెలిపాయి. ఇటీవలే 'ఛోరి 2'తో ప్రేక్షకుల్ని పలకరించింది నుస్రత్.

## విత్తన బంతులతో సామాజిక వనాలు పెంచడం అవసరం

● మన దేశీయ విత్తనాలను పరిరక్షించండి ● వేసవిలో మనం తినే పండ్ల విత్తనాలతో విత్తన బంతులు చేయండి ● పక్షులు గూళ్ళు పెట్టుకునే, పశుపక్ష్యాదులకు ఆహారాన్ని ఇచ్చే మొక్కలు పెంచాలి ● ఎం వి. ప్రణవ్ గోపాల్, చైర్మన్, వీఎంఆర్‌డిఎ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** విత్తనబంతులతో సామాజిక వనాలు పెంచడం అవసరం అని వీఎంఆర్ డిఎ చైర్మన్ ఎం వి. ప్రణవ్ గోపాల్ అన్నారు. సోమవారం ఉదయం వీఎంఆర్ డిఎ, సిఫా, గ్రీన్ అంబాసిడర్స్, ఎస్ ఆర్ యు - జివిఎంసి, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జిఒ ల నేతృత్వంలో 20 వేల విత్తన బంతులు చల్లిన అనంతరం ఆయన మాట్లాడారు. విత్తన బంతులతో సామాజిక వనాలు పెంచడం అవసరం అన్నారు. ఔషధ గుణాలు ఉన్న, పక్షులు గూళ్ళు పెట్టుకునే, పక్షులకు ఇతర జీవులకు ఆహారాన్ని ఇచ్చే చెట్ల విత్తనాలతో విత్తన బంతులు తయారు చేయించడం అవసరం అని వివరించారు. పది వేల సంవత్సరాల క్రితం వ్యవసాయం చేయడం ప్రారంభించిన కాలం లో విత్తన బంతులు తయారు చేసి తమకు అవసరమైన చోట వనాలు పెంచారని, ఆ విధానాన్ని మన కైలాస గిరి మీద కూడా అనుసరించామన్నారు. మన దేశీయ విత్తనాలను పరిరక్షించడం ఆనంద దాయకం అన్నారు.

మెట్రో పాలిటిన్ కమిషనర్ విశ్వనాథన్ మాట్లాడుతూ వేసవిలో మనం తినే పండ్ల విత్తనాలతో విత్తన బంతులు చేయాలి. అడవులు జీవరాశికి ఊపిరితిత్తుల వలే పని చేస్తాయి. కాబట్టి అడవులు కాపాడే బాధ్యత మనది. దేశీయ ఆవు పేడ, ఒండ్రు మట్టి, బూడిద దేశీయ అడవి జాతి, ఔషధ గుణాలు కలిగిన, పక్షులు గూళ్ళు పెట్టుకునే, పశుపక్ష్యాదులకు ఆహారాన్ని ఇచ్చే చెట్లు విత్తనాలు తో ఈ విత్తన బంతులు తయారు చేయడం జరిగిందిన్నారు.

సిఫా ట్రస్ట్ సిఇఒ డాక్టర్ శశిప్రభ మాట్లాడుతూ విత్తన బంతులు విషయానికి వస్తె సిరిమాను, అడ్డాకు, బుస, మర్రి, రావి, జువ్వి, నేరేడు, మారేడు, కరక్కాయ, తానికాయ, ఉసిరికాయ, పొగడ, దేవకాంచన, ఇండియన్ చెర్రీ, పొన్న, కుంకుడు,అంకుడు, కొడిస్సి, మామిడి, వేప, గచ్చ, రేగు, సీమచింత, గుగ్గిలం, కోయిల్, కానుగ, వెదురు, బిల్, చింత, పనస విత్తనాలు వినియోగించామన్నారు.

ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి రీజనల్ ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ టివి ముకుంద రావు, ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ శ్రీనివాసరావు, ఎస్ ఆర్ యు - జివిఎంసి ప్రాజెక్ట్ ఇంజినీర్ దాట్ల వివేక్ వర్మ, విఎంఆర్డిఏ అధికారిని సుజాత శివాని, కైలాసగిరి హార్టికల్చర్ ఆఫీసర్ రమేష్, ఎస్ ఆర్ యు జీవీఎంసీ ప్రాజెక్ట్ ఇంజనీర్ దాట్ల వివేక్ వర్మ, గ్రీన్ క్లైమేట్ టీం వ్యవస్థాపక కార్యదర్శి జే వి రత్నం, గ్రీన్ వాలంటీర్ ఐ కృష్ణకుమారి, ఎస్ ఆర్ యు జీవీఎంసీ ప్రతినిధి మంగరాజు, గ్రీన్ అంబాసిడర్స్ సంస్థ ప్రతినిధులు పుష్ప, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## 25 కోట్ల తేనెటీగలు తప్పించుకున్నాయి!

### వాషింగ్టన్‌లో బోల్తా పడిన తేనెతుట్టెల వాహనం



**వాషింగ్టన్:** మల్లాది 'నత్తలొస్తున్నాయ్ జాగ్రత్త' నవల గుర్తుందా? కెన్యా నుంచి వచ్చిన భయంకరమైన రాక్షస నత్తలు ఓ రైలు ప్రమాదంలో తప్పించుకుని ఆంధ్ర రాష్ట్రంపై పడతాయి. చూస్తుండగానే అసంఖ్యాకంగా పెరిగిపోయి అల్లకల్లోలం చేసిపారేస్తాయి. అదీ, ఇదీ అని తేడా లేకుండా దొరికిన దాన్నల్లా తినేస్తూ భయోత్పాతం సృష్టిస్తాయి. అమెరికాలో వాషింగ్టన్ రాష్ట్రంలో కూడా అలాంటి సంఘటనే ఒకటి జరిగింది. ఒకటీ రెండూ కాదు, ఏకంగా 25 కోట్ల తేనెటీగలు తప్పించుకున్నాయి!

31,751 కిలోల తేనెతుట్టెలతో వెళ్తున్న వాహనం లిండెన్ సమీపంలో కెనడా సరిహద్దు ప్రాంతంలో ఓ మూలమలుపు వద్ద వేగాన్ని డ్రైవర్ నియంత్రించలేకపోవడంతో బోల్తా పడింది. తేనెతుట్టెలన్నీ చెల్లాచెదురుగా పడిపోవడంతో తేనెటీగలు బయటికొచ్చి జారుకున్నాయి. విషయం తెలియగానే పోలీసులు తేనెటీగల నిపుణులతో హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. అంతా కలిసి తేనెతుట్టెలను ఒక్కచోటికి చేర్చారు. తప్పించుకున్న తేనెటీగల కోసం ఎదురుచూస్తూ గడుపుతున్నారు. అవి తప్పకుండా తుట్టెల వద్దకు తిరిగొస్తాయని నిపుణులు చెప్పారు.

"తేనెటీగలు రాణి ఈగను విడిచి ఉండలేవు. దాన్ని తీసుకొని రెండు మూడు రోజుల్లో వచ్చేస్తాయి" అని వివరించారు. కనుక రెండు మూడు రోజులపాటు పరిసర ప్రాంతాలకు రావొద్దని స్థానికులకు పోలీసులు సూచించారు. అమెరికాలో లక్షలాది తేనెటీగలను తరచుగా ఇలా ఒకచోటి నుంచి మరోచోటికి తరలిస్తుంటారు. వ్యవసాయంలో తేనెటీగలది కీలక పాత్ర. పరాగ సంపర్కానికి, పంటలు పండడానికి దోహదపడతాయి. ప్రపంచవ్యాప్తంగా తేనెటీగల సంఖ్య భారీగా తగ్గిపోతుండటంతో మే 20ని 'ప్రపంచ తేనెటీగల దినం'గా జరుపుకోవాలని ఐరాస 2018లో పిలుపునిచ్చింది.

కోర్కెలు తీర్చే కల్పవల్లి ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం
శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ అమ్మవారి జాతర మహోత్సవం
వి.మాడుగుల, అనకాపల్లి జిల్లా.
జూన్ 3వ తేదీ మంగళవారం
విచ్చేయుచున్న అశేష భక్త జనానికి ప్రత్యేక ఆహ్వానం



శ్రీ పుప్పాల అప్పలరాజు గారు
ఆలయ కమిటీ చైర్మన్.



ఆలయ కమిటీ సభ్యులు
శ్రీ శ్రీనాధు శ్రీనివాసరావు ( దేవరపల్లి శ్రీను )
శ్రీ దంగేటి సూర్యారావు
శ్రీ భీమరశెట్టి పైడయ్య నాయుడు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123, vspnews4@gmail.com